PRGI NO : TGTEL/26/A2002
EDITOR: PEMBI MAHENDHAR

# నవగీతం

NAVAGEETAM DINAPATHRIKA
తెలుగు దినపత్రిక

హైదరాబాద్ సంపుటి : 1 సంచిక : 115 పేజీలు : 8 సోమవారం 14 సెప్టెంబర్ 2026 వెల : 4/-




# ఫలితాలు కనిపించాలి!

‘బ్రిక్స్ పగ్గాలు చైనాకు.. ఇకపై ఫలితాలు చూపించాల్సిందే’

బ్రిక్స్ ముగింపు సమావేశంలో ప్రధాని మోదీ

దిల్లీ డిక్లరేషన్‌ను కాలపరిమితితో అమలు చేయాలని బ్రిక్స్ దేశాలకు మోదీ సూచన

బ్రిక్స్ ఇక కేవలం దేశాల కూటమి కాదని, పరిష్కారాల వ్యవస్థ అన్న ప్రధాని



## రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి


- వారి గళాన్ని వినిపిస్తున్నాం.. అందుకే బ్రిక్స్‌పై నమ్మకం
- బ్రిక్స్ కూటమిపై గ్లోబల్ సౌత్ దేశాలకు విశ్వాసం పెరిగిందన్న మోదీ




గ్లోబల్ సౌత్ దేశాలు ప్రపంచ సంక్షోభాల విషయంలో ముందు వరుసలో ఉన్నప్పటికీ.. నిర్ణయాలు తీసుకునే విషయంలో మాత్రం వెనుక వరుసలో ఉండిపోతోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇకపై గ్లోబల్ సౌత్ నిబంధనలు పాటించేవిగానే ఉండకూడదని.. నియమాలు రూపొందించేవిగా ఎదగాలని ఆకాక్షించారు. భిన్నత్వమే బ్రిక్స్ దేశాల బలమని అన్నారు. దిల్లీలోని భారత మండపంలో జరుగుతోన్న బ్రిక్స్ వార్షిక సదస్సులో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.

## మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

- భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన వస్తే
- శత్రువుల వెన్నులో వణుకు పుట్టేలా ప్రధాని మోదీ చేశారు
- 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో ముందుంటుందనే విశ్వాసాన్ని మోదీ ప్రజలకు కలిగించారన్న షా
- మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని స్పష్టం
- డీకాలనైజేషన్ అంటే సత్యాన్ని ప్రామాణికంగా చూపడమేనని వ్యాఖ్య





## రేవంతన్న మాస్ లీడర్

- మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోను
- వరంగల్‌లో కార్యకర్తల భేటీలో కొండా సురేఖ దంపతులు కీలక వ్యాఖ్యలు
- కొండా సురేఖను సారీ చెప్పమన్నారని, కానీ అందుకు ఆమె అంగీకరించలేదు
- కాంగ్రెస్‌లోనే ఉంటామని, రాహుల్‌గాంధీని ప్రధానిగా చేయడమే తమ లక్ష్యం

## పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు

**వినాయక చవితి శుభాకాంక్షలు**



వినాయక చవితి సందర్భంగా నేడు కార్యాలయానికి సెలవు. కావున రేపు (మంగళవారం) పత్రిక వెలువడదు. పునర్దర్శనం బుధవారం.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

- కీలక దేశాధినేతలతో మోదీ వరుస భేటీలు
- కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక చర్చలు
- ఫిలిప్పీన్స్, ఉగాండా, దక్షిణాఫ్రికా, బురుండి నేతలతో కూడా భేటీలు
- వాణిజ్యం, వ్యూహాత్మక భాగస్వామ్యం, గ్లోబల్ సౌత్‌పై ప్రధానంగా చర్చలు





## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

ప్రజలకు జాతీయ హిందీ దినోత్సవ శుభాకాంక్షలు

తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా

హైదరాబాద్

భారతదేశ భిన్నత్వంలో ఏకత్వానికి భారతీయ భాషలు ప్రతిబింబాలని, అవి దేశ సమున్నత సాంస్కృతిక వారసత్వానికి అమూల్యమైన ప్రతీకలని తెలంగాణ గవర్నర్ శివప్రతాప్ శుక్లా అన్నారు. ఈ నెల 14 వ తేదీన జాతీయ హిందీ దినోత్సవం సందర్భంగా ప్రజలకు గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుభాకాంక్షలు తెలిపారు. హిందీతో పాటు భారతీయ భాషల పరిరక్షణ, ప్రోత్సాహం ద్వారా మన - మిగతా3లో

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

- రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చింది
- హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ
- ఆర్యవైశ్యుల సమస్యలను పరిష్కరిస్తానని హామీ
- ఉమ్మడి ఏపీ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఏర్పాటు
- భవిష్యత్ ఉంటుందని రోశయ్య ఆనాడే సలహా ఇచ్చారు



హైదరాబాద్

ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారన్న సీఎం రేవంత్ రెడ్డి పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారని స్పష్టం చేసారు. ఆయన ఇవాళ హైదరాబాద్ ఉప్పల్ భగాయత్‌లో ఆర్యవైశ్య ఆత్మగౌరవ భవన్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నముఖ్యమంత్రి ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తానని, వారి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారని రేవంత్ రెడ్డి ప్రశంసించారు. ఆర్యవైశ్య సోదరులు పేదలకు ఉదారంగా అప్పు ఇస్తారని, తాను సుదీర్ఘ కాలం రాజకీయాల్లో రాణిస్తానని మాజీ సీఎం - మిగతా3లో



## బ్యాగు బ్రాండెడే బియ్యమే రేషన్?

- పక్కదారి పడుతున్న సన్నబియ్యం
- రూ.2 లక్షల విలువ చేసే బియ్యం స్వాధీనం
- పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యాన్ని కొందరు అక్రమార్కులు పక్కదారి పట్టిస్తున్నారు
- ఈ నేపథ్యంలోనే బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠా
- పాలిష్ బియ్యాన్ని పట్టుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

హైదరాబాద్

పేదల కోసం ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సన్న బియ్యం పక్కదారి పడుతున్నాయి. కొందరు అక్రమార్కులు అడ్డదారుల్లో బియ్యాన్ని సేకరించి వాటిని మిల్లుల్లో పాలిష్ చేయించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. కొందరు ఇదే బియ్యాన్ని సీఎంఆర్‌కు తిరిగి అంటగడుతున్నారనే ఆరోపణలొస్తున్నాయి. ఆగస్టు నెలలో రేషన్ - మిగతా3లో

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది

- జిన్‌పింగ్‌తో మోదీ భేటీపై 4 ప్రశ్నలు సంధించిన కాంగ్రెస్
- మోదీ-జిన్‌పింగ్ భేటీ తర్వాత కేంద్రంపై కాంగ్రెస్ విమర్శలు
- గల్వాన్, అరుణాచల్ ప్రదేశ్‌పై ప్రభుత్వ వైఖరిని ప్రశ్నించిన కాంగ్రెస్
- చైనాతో రికార్డు స్థాయిలో పెరిగిన వాణిజ్య లోటుపై తీవ్ర ఆందోళన



నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
14 సెప్టెంబర్ 2026

# ఫలితాలు కనిపించాలి!

బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రెండో రోజు ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిక్స్ దేశాలు తీసుకున్న నిర్ణయాలు కేవలం పత్రాలకే పరిమితం కాకుండా, క్షేత్రస్థాయిలో కనిపించే ఫలితాలుగా మారాలని స్పష్టం చేశారు. దిల్లీలో ఆమోదించిన డిక్లరేషన్, బ్రిక్స్ దేశాల ఉమ్మడి లక్ష్యాలకు స్పష్టమైన దిశ చూపుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో జరిగిన 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సమావేశంలో ఆదివారం మధ్యాహ్నం మోదీ మరోసారి మాట్లాడారు. రెండు రోజుల పాటు జరిగిన చర్చలు బ్రిక్స్‌పై తమ నమ్మకాన్ని మరింత పెంచాయని అన్నారు. బ్రిక్స్ కేవలం కొన్ని దేశాలు కలిసి పనిచేసే వేదిక మాత్రమే కాదని, ప్రపంచ సమస్యలకు పరిష్కారాలు వెతికే వ్యవస్థగా మారుతోందని పేర్కొన్నారు. బ్రిక్స్ సదస్సులో తీసుకున్న నిర్ణయాలను ఇకపై కాలపరిమితితో అమలు చేయాల్సిన అవసరం ఉందని మోదీ స్పష్టం చేశారు. నిర్ణయాలు, ప్రకటనలు కేవలం ఫైళ్లలో ఉండిపోకూడదని, ప్రజలకు నేరుగా ఉపయోగపడేలా వాటిని అమలు చేయాలని అన్నారు. చివరి స్థాయిలోనూ ఫలితాలు కనిపించేలా కలిసి పనిచేయాలని బ్రిక్స్ దేశాలకు పిలుపునిచ్చారు. ప్రపంచం ఇప్పుడు బ్రిక్స్ నుంచి కేవలం ఆలోచనలు, హామీలను మాత్రమే ఆశించడం లేదని అన్నారు. స్పష్టమైన ఫలితాలను కోరుకుంటోందని, బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ఈ అంచనాలను అందుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. కీలక ఖనిజాలు, సరఫరా వ్యవస్థల విషయంలో బ్రిక్స్ దేశాల మధ్య సహకారం మరింత పెరగాల్సిన అవసరం ఉందని మోదీ చెప్పారు. బ్రిక్స్ లాజిస్టిక్స్ సప్లై చైన్ కోఆపరేషన్ ఫ్రేమ్‌వర్క్ ద్వారా సరఫరా వ్యవస్థలను మరింత నమ్మకంగా, బలంగా మార్చుకోవచ్చని తెలిపారు. కీలక ఖనిజాలు ప్రస్తుతం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు చాలా ముఖ్యమైనవిగా మారుతున్నాయని అన్నారు. ఇంధన భద్రతతో పాటు తక్కువ కాలుష్యంతో కూడిన సాంకేతికతల అభివృద్ధిలో వీటి పాత్ర కీలకమని చెప్పారు. వనరులు ఉన్న దేశాల హక్కులను గౌరవిస్తూ సరఫరా వ్యవస్థలను నమ్మకంగా, వైవిధ్యంగా, స్థిరంగా మార్చుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

**టెక్నాలజీ విషయంలో అందరికీ అవకాశం!**




టెక్నాలజీ, కీలక ఖనిజాలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం బ్రిక్స్ దేశాల ఉమ్మడి అభివృద్ధికి అడ్డంకిగా మారే అవకాశం ఉందని మోదీ హెచ్చరించారు. సాంకేతికతను అందిపుచ్చుకునే విషయంలో అందరికీ సమాన అవకాశాలు ఉండాలని అన్నారు. ఇదే సమయంలో కొత్త ఆవిష్కరణలకు బ్రిక్స్ ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. బ్రిక్స్ ఇంక్యుబేటర్ నెట్‌వర్క్ ద్వారా స్టార్టప్‌లు, ఇంక్యుబేటర్లను అనుసంధానం చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఆలోచనలు, పెద్ద స్థాయిలో అమలు చేయగల పరిష్కారాలను ప్రోత్సహించేందుకు బ్రిక్స్ స్టార్టప్ ఇన్నోవేషన్ ఫండ్‌ను ప్రతిపాదించినట్లు వెల్లడించారు. వ్యవసాయ రంగంలోనూ టెక్నాలజీని మరింత సమర్థంగా ఉపయోగించుకునేలా బ్రిక్స్ నెట్‌వర్క్ ఆన్ డిజిటల్ అగ్రికల్చర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు మోదీ తెలిపారు. కృత్రిమ మేధ, భౌగోళిక సాంకేతికత, డిజిటల్ మౌలిక వసతులను రైతుల అవసరాలకు అనుగుణంగా ఉపయోగించుకోవడమే దీని లక్ష్యమన్నారు. గ్లోబల్ సౌత్ దేశాల్లో బ్రిక్స్‌పై నమ్మకం పెరుగుతోందని మోదీ చెప్పారు. ఆయా దేశాల గొంతుకను వినడం, వారి అనుభవాలను గౌరవించడం, వారికోసం మాత్రమే కాకుండా వారితో కలిసి పరిష్కారాలను రూపొందించడం వల్లే ఈ నమ్మకం పెరిగిందన్నారు.

**బ్రిక్స్ బలం వైవిధ్యంలోనే!**

వేర్వేరు దేశాలు, వేర్వేరు పరిస్థితులు ఉన్నప్పటికీ సహకారంతో ముందుకు సాగడమే బ్రిక్స్ ప్రత్యేకత అని ప్రధాని అన్నారు. వైవిధ్యమే తమ బలం అని పేర్కొన్నారు. ఈ సహకారం మానవాళికి ఉపయోగపడేలా ఉండాలని ఆకాంక్షించారు. సదస్సులో పాల్గొన్న దేశాల నేతలు, ప్రతినిధులకు మోదీ కృతజ్ఞతలు తెలిపారు. వారి సూచనలు, ఆలోచనలు బ్రిక్స్ సహకారానికి మరింత బలం చేకూర్చాయని అన్నారు. తదుపరి బ్రిక్స్ సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనున్న చైనాకు శుభాకాంక్షలు తెలిపారు. న్యూఢిల్లీ సదస్సును విజయవంతం చేసిన అన్ని దేశాల బృందాలను అభినందించారు. దిల్లీ డిక్లరేషన్‌తో బ్రిక్స్ మరింత విస్తృతంగా, బలమైన లక్ష్యాలతో ముందుకు సాగాలని మోదీ స్పష్టం చేశారు.

# రూల్స్ ఫాలో అవ్వడం కాదు.. సెట్ చెయ్యాలి

బ్రిక్స్ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల గళాన్ని బలంగా వినిపిస్తున్నామని, అందుకే ఆ దేశాలకు ఈ కూటమిపై విశ్వాసం గణనీయంగా పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ బలానికి మూలమని ఆయన ఉద్ఘాటించారు. న్యూఢిల్లీలోని భారత్ మండపంలో ఆదివారం జరిగిన 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ముగింపు సమావేశంలో ప్రధాని ప్రసంగించారు. ఈ కూటమిలో గ్లోబల్ సౌత్ దేశాల ఆందోళనలు, అనుభవాలకు తగిన ప్రాధాన్యత ఇస్తున్నందునే వాటి నమ్మకాన్ని చూరగొన్నామని తెలిపారు. "నా వ్యక్తిగత అనుభవం నుంచి చెబుతున్నాను, బ్రిక్స్ పట్ల గ్లోబల్ సౌత్ దేశాల విశ్వాసం పెరిగింది. ఎందుకంటే వారి గొంతు ఇక్కడ వినిపిస్తుంది, వారి అనుభవాలను గౌరవిస్తాం. పరిష్కారాలను కేవలం వారి కోసం మాత్రమే కాకుండా, వారితో కలిసి రూపొందిస్తాం. మా భిన్నత్వం, సహకారమే బ్రిక్స్ అసలైన బలం" అని ప్రధాని మోదీ వివరించారు. ఈ వేదికపై విభిన్న దేశాల మధ్య సహకారం ప్రపంచ పురోగతికి, మానవాళి శ్రేయస్సుకు దోహదపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యత ప్రాముఖ్యతను ప్రధాని నొక్కిచెప్పారు. "భారతీయ నాగరికతలో ప్రకృతికి తల్లి స్థానం ఇచ్చాం. శతాబ్దాలుగా, అభివృద్ధి, పర్యావరణం అనేవి ఒకదానికొకటి ప్రత్యామ్నాయాలు కాదని, అవి పరస్పర పూరకాలు అనే




బలమైన నమ్మకం మాది" అని మోదీ అన్నారు. భవిష్యత్ తరాల పట్ల తమ బాధ్యతను గుర్తిస్తూ మానవాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ మధ్య సమతుల్యతను పాటించడంపై బ్రిక్స్ దృష్టి సారించిందని తెలిపారు. బ్రిక్స్ ఫ్రేమ్‌వర్క్‌లో చేపట్టిన పలు కార్యక్రమాలను ప్రధాని ప్రస్తావించారు. "స్వచ్ఛ ఇంధన వ్యవస్థలను మరింత విశ్వసనీయంగా, సమర్థవంతంగా, అందుబాటులోకి తెచ్చేందుకు స్మార్ట్ గ్రిడ్లు, ఇంధన నిల్వల కోసం 'బ్రిక్స్ డిజిటల్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'ను ఏర్పాటు చేశాం" అని వెల్లడించారు.

అదేవిధంగా, వ్యవసాయం, వాతావరణ మార్పుల అనుసరణ, పర్యావరణ సుస్థిరత వంటి రంగాల్లో సంప్రదాయ జ్ఞానాన్ని ఆధునిక శాస్త్రంతో అనుసంధానించడం ఎంతో ముఖ్యమని అన్నారు. "వ్యవసాయ పర్యావరణం, పునరుత్పాదక వ్యవసాయం కోసం ఏర్పాటు చేసిన సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్.. సంప్రదాయ పరిజ్ఞానాన్ని ఆధునిక విజ్ఞానంతో కలుపుతాయి" అని పేర్కొన్నారు.

"మనమంతా విభిన్న వాస్తవికతలతో ముడిపడి ఉండవచ్చు, కానీ సహకారంతో కలిసికట్టుగా ఎదుగుతాం, మానవాళి కోసం వికసిస్తాం. మన భిన్నత్వమే మన గుర్తింపుగా, మన సహకారమే మన స్ఫూర్తిగా నిలవాలి. మన పురోగతి సమస్త మానవాళికి సేవ చేయాలి" అంటూ ప్రధాని తన ప్రసంగాన్ని ముగించారు.

**జిన్‌పింగ్ సమక్షంలోనే.. అరుదైన ఖనిజాల అంశం..!**

సాంకేతికతను, సంక్లిష్ట ఖనిజాలను చూపి బెదిరింపులకు పాల్పడటాన్ని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఇలాంటి చర్యలు సమష్టి వృద్ధికి అడ్డంకులు సృష్టిస్తాయని పరోక్షంగా చైనాను ఉద్దేశిస్తూ పేర్కొన్నారు. అరుదైన ఖనిజాలపై చైనా ఆధిపత్యం చెలాయిస్తున్న నేపథ్యంలో మోదీ ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఆ సమయంలో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ అక్కడే ఉండడం గమనార్హం. కాగా ప్రపంచంలోని అరుదైన ఖనిజాలలో సుమారు 90శాతం చైనానే ప్రాసెస్ చేస్తుంది. ఈ ఖనిజాలు సోలార్ ప్యానెళ్ల నుంచి స్మార్ట్‌ఫోన్‌ల వరకు అన్నింటిలోనూ ఉపయోగిస్తారు. గతేడాది అమెరికాతో వాణిజ్య యుద్ధం నేపథ్యంలో.. ఈ అరుదైన ఖనిజాల ఎగుమతిపై నిబంధనలను చైనా కఠినతరం చేసింది. తర్వాత ఆ ఆంక్షలలో కొన్నింటిని సడలించింది.

# మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు

గతంలో ఉగ్రవాద దాడులు జరిగినప్పుడు పాకిస్థాన్ భూభాగంలోకి చొరబడి మరీ సమాధానం చెప్పే ప్రధాని భారత్‌కు ఉంటారని ఎవరూ ఊహించలేదని అమిత్ షా అన్నారు. సర్జికల్ స్ట్రైక్, ఎయిర్ స్ట్రైక్ లేదా 'ఆపరేషన్ సిందూర్', ఇలా ఏది తీసుకున్నా, భారత్‌పై దాడి చేయాలనే ఆలోచన చేయడానికి కూడా శత్రువులు వెన్నులో భయం పుట్టేలా చేసే రక్షణ విధానాన్ని నరేంద్ర మోదీ రూపొందించారని అన్నారు. రామ జన్మభూమి ఆలయ నిర్మాణం, కాశీ విశ్వనాథ్ కారిడార్, కేదార్‌నాథ్ పునరుద్ధరణ లేదా 'మహాకాల్ లోక్' నిర్మాణం వంటివి, ఏళ్ల తరబడి ఎవరూ మాట్లాడటానికి కూడా సాహసించని ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేశారని చెప్పారు. మోదీ నాయకత్వంలో దేశంలోని అన్ని రంగాల్లో సంస్కరణలు తీసుకువచ్చారని, 2047 నాటికి దేశం అన్ని రంగాల్లో అన్ని దేశాల కంటే ముందుంటుందనే బలమైన విశ్వాసాన్ని ప్రజలకు కలిగించారని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. 2014లో భారత్? 'ఫ్రాజైల్ ఫైవ్' (బలహీనమైన ఐదు దేశాలు) జాబితాలో ఉండగా, నేడు అగ్రశ్రేణి కలిగిన ఐదు దేశాల్లో ఒకటిగా నిలిచిందని తెలిపారు. నేడు ప్రపంచ దేశాలతో భారత్?కు ఉన్న రత్నాలు, ఆభరణాల వ్యాపార సంబంధాలకు దాదాపు 6,000 సంవత్సరాల నాటి సుదీర్ఘమైన చరిత్ర ఉందని షా పేర్కొన్నారు. ఆదివారం ముంబయిలో జరిగిన 52వ ఇండియా జెమ్ అండ్? జ్యువెలరీ అవార్డుల కార్యక్రమంలో పాల్గొన్న షా ఈ మేరకు ప్రసంగించారు. "ల్యాబ్ గ్రోన్ డైమండ్ల(కృత్రిమ వజ్రాలు) వ్యవస్థపై భారతీయులకు పట్టు ఉండాలి. దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సామర్థ్యాలు మన వద్ద ఉన్నాయి. పరిమాణం పరంగా చూస్తే, ల్యాబ్-గ్రోన్ డైమండ్ల మార్కెట్ ప్రస్తుత వజ్రాల మార్కెట్ కంటే దాదాపు 50 రెట్లు విస్తరించే అవకాశం ఉంది. కాబట్టి ఇది మన దేశానికి ఒక గొప్ప అవకాశం అని చెప్పవచ్చు. వీటన్నింటికీ మించి దేశాన్ని ముందుకు నడిపించేందుకు సమర్థులైన పారిశ్రామికవేత్తలు మన దేశంలో ఉన్నారు. వజ్రాలను తయారు చేసే యంత్రాల ఉత్పత్తి నుంచి, ఆభరణాల రూపకల్పన, బ్రాండ్‌లను అభివృద్ధి చేయడం, ప్రపంచ వ్యాప్తంగా భారతీయ కంపెనీల షోరూమ్‌లను తెరవడం వరకు




ప్రతి ఒక్క అడుగు భారతీయ హస్తాల్లోనే ఉండాలి."

**'డీకాలనైజేషన్ అంటే గతాన్ని తుడిచిపెట్టడం కాదు'**

డీకాలనైజేషన్ అంటే కేవలం గతాన్ని తుడిచిపెట్టడం మాత్రమే కాదని, సత్యాన్ని భారతీయ కోణంలో ప్రామాణికంగా అందించడమేనని అమిత్ షా స్పష్టం చేశారు. దేశ చరిత్ర, సంప్రదాయాలు, భాషలు, పురావస్తు గ్రంథాలను కాపాడుకోవాలని, అలాగే వాటిని ప్రజల చెంతకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. బ్రిటిష్ వారు జ్ఞానాన్ని, అధికారాన్ని ఒకదానితో ఒకటి ముడిపెట్టారని, ఆ ఫ్రేమ్‌వర్క్ నుంచి జ్ఞానాన్ని విముక్తం చేయడమే ఇప్పుడు మన ముందున్న కర్తవ్యమని షా వ్యాఖ్యానించారు. ఒక దేశం ఎంత శక్తిమంతమైనదైనప్పటికీ, అది తన జ్ఞాపకాలు, చరిత్ర, సంప్రదాయాలు, సంస్కృతి, భాషల, పురాతన గ్రంథాలను కాపాడుకోవడంలో విఫలమైతే ఎక్కువ కాలం మనుగడ సాధించలేదని స్పష్టం చేశారు. ఆదివారం, ముంబయిలోని ఆసియాటిక్ సొసైటీలో 'గణేశ్? జ్ఞానార్థి' ప్రదర్శన ప్రారంభోత్సవంలో ఆయన ఈ మేరకు ప్రసంగించారు.

"నిజమైన జ్ఞానం ఎన్నడూ ఒక సిద్ధాంతానికి బందీ కాకూడదు. దాన్ని ఏ విధంగానైనా బంధిస్తే, అసలు జ్ఞానానికున్న అర్థాన్నే మార్చినట్లు అవుతుంది. కాబట్టి జ్ఞానం, దాని ప్రకటన స్వేచ్ఛగా, నిరభ్యంతరంగా ఉండాలి. చాలా కాలంగా భారతీయ జ్ఞానాన్ని వలసవాద దృక్పథంతోనే వివరించారు. ఫలితంగా భారతీయుల్లో ఒక రకమైన ఆత్మన్యూనతా భావం ఏర్పడింది. ఆసియాటిక్ సొసైటీ వంటి సంస్థలు ఈ జ్ఞానాన్ని పరిరక్షించి దేశం, ప్రపంచ శ్రేయస్సు కోసం ఉపయోగించడానికి సహాయపడతాయి." ఈ సందర్భంగా, బీజేపీ నాయకుడు వినయ్ సహస్రబుద్ధే నేతృత్వంలోని 'ఆసియాటిక్ సొసైటీ' నూతన కమిటీకి షా ఒక సూచన చేశారు. సంస్థ వద్ద ఉన్న విస్తారమైన సమాచార భాండాగారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలని చెప్పారు. అలాగే, భారతీయ కోణంలో చారిత్రక పరిశోధనలు సాగించేందుకు వారిని ఈ సంస్థకు ఆహ్వానించాలని సూచించారు. రెండు శతాబ్దాలకు పైగా చరిత్ర కలిగిన ఈ సొసైటీలోని గ్రంథాలు, పత్రాలను డిజిటలైజ్ చేసి, దేశంలోని ఇతర గ్రంథాలయాలతో ఎలక్ట్రానిక్ పద్ధతిలో పంచుకోవాలని పిలుపునిచ్చారు. భారతీయ వారసత్వాన్ని పరిరక్షించే సంస్థలు, గ్రంథాలను అనుసంధానించే ఒక ఉమ్మడి వేదికను సృష్టించాలని, దానికి ఆసియాటిక్ సొసైటీ ప్రముఖ పాత్ర పోషించాలని ఆయన ప్రతిపాదించారు. మహారాష్ట్ర వ్యాప్తంగా గ్రామాల్లోని ఇళ్లలో ఉన్న తాళపత్ర గ్రంథాలు, పూర్వీకుల శాస్త్రాలను గుర్తించి, వాటిని జ్ఞాన్ భారతం జాతీయ తాళపత్ర గ్రంథ మిషన్ పరిధిలోకి తీసుకురావాలని షా నొక్కి చెప్పారు. భారత ఆర్థిక, వ్యూహాత్మక పురోగతిని సుసంపన్నం చేసే జ్ఞానం తాళపత్ర గ్రంథాల్లో ఉంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. మహాభారతం, జైన కల్పసూత్రం, బౌద్ధ గ్రంథాల సచిత్ర ప్రతులతో సహా ఆసియాటిక్ సొసైటీ వద్ద ఉన్న విస్తారమైన సేకరణలు, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థులకు, పరిశోధకులకు అందుబాటులో ఉంచాలని పేర్కొన్నారు. తాను కేవలం కేంద్ర హోం మంత్రిగా మాత్రమే కాకుండా, వేల సంవత్సరాలుగా కొనసాగుతున్న భారతీయ జ్ఞాన సంప్రదాయాన్ని ముందుకు తీసుకెళ్లే ఉద్యమంలో ఒక భాగస్వామిగా ఈ సొసైటీకి వచ్చానని షా పేర్కొన్నారు.

## దక్షిణాఫ్రికాతో ఆర్థిక బంధంపై ఫోకస్

దిల్లీ వేదికగా 18వ బ్రిక్స్ సదస్సు జరిగిన వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ పలువురు దేశాధినేతలతో వరుసగా ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించారు. కజకిస్థాన్ అధ్యక్షుడు కస్సిమ్- జొమార్ట్ టోకయేవ్, ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్, దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసా, ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపో, బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే న్దాయిషిమియేతో మోదీ భేటీ అయ్యారు. ఆ సమావేశాల్లో ఇరు దేశాల మధ్య సంబంధాలు, ఆర్థిక సహకారం, ప్రాంతీయ పరిణామాలు, గ్లోబల్ సౌత్‌కు సంబంధించిన అంశాలపై చర్చలు జరిగాయి.

**టోకయేవ్‌తో కీలక చర్చలు**

బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు దిల్లీ వచ్చిన కజకిస్థాన్ అధ్యక్షుడు టోకయేవ్‌తో మోదీ ద్వైపాక్షిక సమావేశం నిర్వహించారు. భారత్-కజకిస్థాన్ మధ్య సంబంధాలకు మూడు దశాబ్దాలకు పైగా చరిత్ర ఉంది. 1992లో కజకిస్థాన్ స్వాతంత్ర్యాన్ని గుర్తించిన తొలి దేశాల్లో భారత్ కూడా ఒకటి. అప్పటి నుంచి ఇరు దేశాల మధ్య రాజకీయ, ఆర్థిక, సాంకేతిక రంగాల్లో సంబంధాలు కొనసాగుతున్నాయి. సాంకేతిక సహకారానికి కూడా ఇరు దేశాలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. భారత్ అందించిన 'పరం బిలిమ్' సూపర్ కంప్యూటర్‌ను కజకిస్థాన్‌లో అప్‌గ్రేడ్ చేసి 2025 జూన్‌లో తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలో టోకయేవ్‌తో మోదీ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది.

**ఫిలిప్పీన్స్‌తో యాక్ట్ ఈస్ట్ దిశగా!**

ఫిలిప్పీన్స్ అధ్యక్షుడు ఫెర్డినాండ్ మార్కోస్ జూనియర్‌తోనూ మోదీ సమావేశమయ్యారు. ప్రస్తుతం ఆసియాన్‌కు ఫిలిప్పీన్స్ అధ్యక్షత వహిస్తున్న నేపథ్యంలో మార్కోస్ భారత్‌కు వచ్చారు. ఆసియాన్‌తో భారత వ్యూహాత్మక భాగస్వామ్యంలో ఫిలిప్పీన్స్ కీలకంగా ఉంది. ముఖ్యంగా వాణిజ్యం, సముద్ర భద్రత, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో అనుసంధానం వంటి అంశాల్లో భారత్-ఆసియాన్ సహకారం కొనసాగుతోంది. మోదీ యాక్ట్ ఈస్ట్ విధానంలో భాగంగా ఈ సంబంధాలకు మరింత ప్రాధాన్యం ఇస్తున్నారు. మార్కోస్ భార్య లూయిస్ అరనెటా-మార్కోస్‌తో కేంద్ర మంత్రి అన్నపూర్ణాదేవి కూడా సమావేశమయ్యారు. మహిళల ఆధ్వర్యంలోని అభివృద్ధి, మహిళలను సమాన భాగస్వాములుగా ముందుకు తీసుకెళ్లాలన్న భారత్ ఆలోచనను ఆమె వివరించారు. దక్షిణాఫ్రికా అధ్యక్షుడు సిరిల్ రమాఫోసాతో మోదీ సమావేశమయ్యారు. బ్రిక్స్‌లో దక్షిణాఫ్రికా కీలక సభ్యదేశంగా ఉంది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో మార్పులు, వాణిజ్య విధానాల్లో పరిణామాలు, సాంకేతిక అభివృద్ధి, వాతావరణ మార్పుల నేపథ్యంలో బ్రిక్స్ దేశాలు కొత్త అవకాశాలను సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని రమాఫోసా ఇప్పటికే పేర్కొన్నారు. కేవలం ఒకరికొకరు వస్తువులు అమ్ముకోవడం మాత్రమే కాకుండా, ఉత్పత్తి, సాంకేతికత, పెట్టుబడులు, పరిశ్రమల రంగాల్లో లోతైన భాగస్వామ్యాలు అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో మోదీ-రమాఫోసా భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది.

**ఉగాండా, బురుండితోనూ భేటీలు**

ఉగాండా ఉపాధ్యక్షురాలు జెస్సికా అలుపోతో మోదీ భేటీ అయ్యారు. 2026 బ్రిక్స్ సదస్సులో పాల్గొంటున్న 10 భాగస్వామ్య దేశాల్లో ఉగాండా కూడా ఉంది. భారత్ అధ్యక్షతన జరుగుతున్న బ్రిక్స్ సదస్సు ద్వారా ఆఫ్రికా దేశాలతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకునే ప్రయత్నం జరుగుతోంది. ఆఫ్రికన్ యూనియన్ ప్రతినిధిగా బ్రిక్స్ సదస్సుకు హాజరైన బురుండి అధ్యక్షుడు ఎవరిస్టే న్దాయిషిమియేతోనూ మోదీ సమావేశమయ్యారు. గ్లోబల్ సౌత్ దేశాల ఉమ్మడి ప్రయోజనాలపై భారత్ దృష్టి పెట్టిన నేపథ్యంలో ఈ భేటీకి ప్రాధాన్యం ఏర్పడింది. ఇదే సమయంలో విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సౌదీ అరేబియా విదేశాంగ మంత్రి ప్రిన్స్ ఫైసల్ బిన్ ఫర్హాన్‌తో సమావేశమయ్యారు. ప్రాంతీయ, అంతర్జాతీయ పరిణామాలతో పాటు ద్వైపాక్షిక సహకారాన్ని మరింత ముందుకు తీసుకెళ్లే అంశాలపై ఇరువురు చర్చించారు.

**ఇక మాటలు కాదు- చేతల్లో ఫలితాలు!**

మరోవైపు 18వ బ్రిక్స్ సదస్సు ముగింపు సందర్భంగా మోదీ కీలక సందేశం ఇచ్చారు. బ్రిక్స్ మూడో దశాబ్దంలోకి అడుగుపెడుతున్న సమయంలో ప్రపంచం నుంచి ఈ కూటమిపై అంచనాలు మరింత పెరిగాయని చెప్పారు. ఇక కేవలం ఆలోచనలు, హామీలు చెప్పడం మాత్రమే సరిపోదని.. స్పష్టమైన ఫలితాలను చూపించాల్సిన సమయం వచ్చిందని మోదీ స్పష్టం చేశారు. సదస్సులో తీసుకున్న నిర్ణయాలను నిర్దిష్ట కాలవ్యవధిలో అమలు చేయాలని పిలుపునిచ్చారు. బ్రిక్స్‌పై గ్లోబల్ సౌత్ దేశాల నమ్మకం పెరుగుతోందని మోదీ అన్నారు. విపత్తుల నిర్వహణ, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల సహకారం, పర్యావరణం వంటి రంగాల్లో భారత్ చేపట్టిన కార్యక్రమాలను ప్రస్తావించారు. బ్రిక్స్ సహకారం కేవలం ప్రభుత్వాలకే పరిమితం కాకుండా వ్యాపారవేత్తలు, రైతులు, పరిశోధకులు, మహిళలు, యువత, సామాన్య ప్రజలకు చేరాలని ఆకాంక్షించారు.

## చైనా విషయంలో కేంద్రం వ్యూహాత్మకంగా లొంగిపోతోంది



చైనా విషయంలో కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిపై కాంగ్రెస్ పార్టీ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించింది. బ్రిక్స్ సదస్సు సందర్భంగా ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్‌ల ద్వైపాక్షిక సమావేశం జరిగిన మరుసటి రోజే, కేంద్రంపై ప్రశ్నల వర్షం కురిపించింది. చైనా ముందు మోదీ సర్కార్ "వ్యూహాత్మకంగా లొంగిపోతోందని" కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. చైనా విషయంలో ప్రభుత్వ మాటలకు, చేతలకు ఏమాత్రం పొంతన లేదని ఆయన విమర్శించారు. సరిహద్దుల్లో శాంతి, ప్రశాంతతలే ఇరు దేశాల మధ్య సత్సంబంధాలకు అత్యంత కీలకమని చైనా అధ్యక్షుడికి ప్రధాని మోదీ స్పష్టం చేసిన మరుసటి రోజే కాంగ్రెస్ ఈ విమర్శలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ మేరకు జైరాం రమేశ్ ఒక ప్రకటన విడుదల చేస్తూ, ప్రధాని మోదీ ముందు నాలుగు కీలక ప్రశ్నలను ఉంచారు.

1. భారత భూభాగంలోకి ఎవరూ ప్రవేశించలేదని, మన పోస్టులు ఏవీ చైనా ఆధీనంలో లేవని 2020 జూన్ 19న మీరు చేసిన ప్రకటన, గల్వాన్ ఘర్షణల తర్వాత చైనాతో చర్చల్లో మన స్థానాన్ని బలహీనపరిచిందా? తూర్పు లఢఖ్‌లోని అనేక ప్రాంతాల్లో సంప్రదాయ పెట్రోలింగ్, పశువుల మేత హక్కులను భారత్ కోల్పోయిందన్న ఆరోపణలపై మీ సమాధానం ఏమిటి?
2. అరుణాచల్ ప్రదేశ్‌లో చైనా చొరబాట్లు పెరిగాయని, అనేక పెట్రోలింగ్ పాయింట్లకు మన సైనికులకు ప్రవేశం లేకుండా పోయిందని వార్తలు వస్తున్నాయి. అరుణాచల్‌లోని పట్టణాల పేర్లను చైనా మార్చడం, దానిని 'దక్షిణ టిబెట్'గా పేర్కొనడం, బ్రహ్మపుత్ర నదిపై 60,000 మెగావాట్ల మెడాగ్ మెగా-డ్యామ్‌ను నిర్మించడం వంటి చర్యలతో మన ఈశాన్య రాష్ట్రాల నీటి భద్రతను ప్రమాదంలో పడేస్తున్నా ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంది?
3. 'ఆపరేషన్ సిందూర్' సమయంలో పాకిస్థాన్‌కు చైనా అండగా నిలిచిందని 2025 జులై 4న ఆర్మీ ఉన్నతాధికారి లెఫ్టినెంట్ జనరల్ రాహుల్ సింగ్ స్పష్టంగా చెప్పారు. కానీ, 2026 ఆగస్టు 25న మాజీ సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ దీనికి పూర్తి భిన్నమైన ప్రకటన చేశారు. చైనా అధ్యక్షుడి పర్యటనకు ముందు వాతావరణాన్ని మార్చే వ్యూహంలో భాగంగానే ఈ వైఖరిలో మార్పు వచ్చిందా?
4. చైనాతో మన వాణిజ్య లోటు రికార్డు స్థాయికి ఎందుకు చేరనిచ్చారు? 2025-26 ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య లోటు 112.6 బిలియన్ డాలర్లకు చేరింది. ఇది మన పరిశ్రమలను, ముఖ్యంగా ఎంఎస్ఎంఈ రంగాన్ని నాశనం చేస్తోంది. కీలకమైన ముడిసరుకులు, విడిభాగాల కోసం చైనాపై ఆధారపడటం ప్రమాదకర స్థాయికి చేరింది. ఈ ఆమోదయోగ్యం కాని పరిస్థితిని మార్చడానికి మీ వద్ద ఉన్న రోడ్‌మ్యాప్ ఏమిటి?

ఈ ప్రశ్నలతో కాంగ్రెస్ పార్టీ, చైనా సరిహద్దు భద్రత, ఆర్థిక సవాళ్లపై కేంద్ర ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పుబట్టింది. ఈ అంశాలపై ప్రభుత్వం దేశ ప్రజలకు స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేసింది.

# బ్యాగు బ్రాండెడే - బియ్యమే రేషన్?

-మొదటిపేజీ తరువాయి

షాపుల్లో ఒకేసారి మూడు నెలల సన్నబియ్యాన్ని పంపిణీ చేశారు. దీంతో ఈ బియ్యం భారీ ఎత్తున పక్కదారి పట్టినట్లు తెలుస్తోంది. ఈ బియ్యాన్ని ప్రముఖ బ్రాండ్ల పేర్లతో కూడిన సంచుల్లో నింపి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. హనుమకొండ జిల్లా హసన్‌పర్తి మండలంలో రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి కమర్షియల్ రైస్ బ్రాండ్ల బస్తాల్లోకి రీప్యాకింగ్ చేసి బ్రాండెడ్ పేరుతో అధిక ధరకు విక్రయిస్తున్న ముఠాను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. దాదాపు రూ.2 లక్షల విలువ చేసే 56 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. హసన్‌పర్తి మండలంలోని మధుతండా పరిధిలో అక్రమంగా నిల్వ ఉంచిన 152 బస్తాల రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీటి విలువ దాదాపుగా రూ.2.70 లక్షలు ఉంటుందని అధికారులు అంచనా వేస్తున్నారు.



**ప్రముఖ బ్రాండ్ల పేరిట విక్రయాలు**

కిలో బియ్యాన్ని రూ.10-15కు కొనుగోలు చేసి సింగిల్ పాలిష్ చేస్తున్నారు. ఆపై జైశ్రీరాం వంటి ప్రముఖ బ్రాండ్‌ల సంచుల్లో ప్యాకింగ్ చేస్తున్నారు. ఈ బియ్యాన్ని కిలో రూ.60-70 చొప్పున మార్కెట్‌లో అమ్ముతున్నారు.

**పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎక్కడ**

రేషన్ బియ్యం అనేక రకాల అక్రమ మార్గాల్లో తరలిపోతున్నప్పటికీ జిల్లా స్థాయి పౌర సరఫరాల శాఖలో పని చేస్తున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రీసైక్లింగ్ చేయడం వంటి వ్యవహారాలపై క్షేత్రస్థాయిలో తనిఖీలు చేయాల్సిన అధికారులు వాటిపై దృష్టి సారించడం లేదన్న ఆరోపణలున్నాయి. టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడులతో వెలుగు చూస్తున్న అక్రమాల నేపథ్యంలో పౌర సరఫరాల శాఖ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం పనితీరుపై ఉన్నతాధికారులు సమీక్షించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**రేషన్ ద్వారా పంపిణీ**

ప్రభుత్వం మిల్లర్ల నుంచి సన్నధాన్యాన్ని (రా రైస్?) తీసుకుని పేద ప్రజలకు రేషన్? కింద పంపిణీ చేస్తోంది. అర్హులైన ప్రతి రేషన్ కార్డుదారునికి నెలకు 6 కిలోల చొప్పున సన్నబియ్యాన్ని ఉచితంగా సరఫరా చేస్తోంది. గతంలో ఇచ్చిన దొడ్డు బియ్యాన్ని ప్రజలు తినకుండా పక్కదారి పట్టిస్తున్నారనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. అయితే ఈ సన్నబియ్యం దందాను రైస్? మిల్లర్లు గుట్టుచప్పుడు కాకుండా చేస్తున్న ఘటనలు అనేకం వెలుగులోకి వచ్చాయి.
ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లోని రైస్ మిల్లర్లు ఈ సన్నధాన్యంలో అక్రమాలకు తెరలేపారు. ప్రభుత్వం దగ్గర నాణ్యమైన ధాన్యాన్ని తీసుకుని బియ్యంగా మార్చి ప్రైవేటు వ్యక్తులకు, కార్పొరేట్ కంపెనీలకు, విదేశాలకు ఎగుమతి చేస్తున్నారు. వాటిని అధిక ధరలు వస్తుండటంతో ఆ నగదును సొమ్ము చేసుకుంటున్నారు.

**ఫోర్టిఫైడ్ బియ్యం అంటే?**

ఫోర్టిఫైడ్ రైస్ అనేవి ప్రత్యేకంగా తయారు చేస్తారు. ముఖ్యంగా పోషకాహార లోపాన్ని భర్తీ చేసేందుకు ఉద్దేశించినవి. వీటిని ప్రత్యేక పద్ధతిలో తయారు చేస్తారు. ముందుగా సాధారణ బియ్యం, నూకలు పిండిగా మారుస్తారు. ఇందులో ఐరన్, పోలిక్ యాసిడ్, విటమిన్ బీ12 వంటి పోషకాలను ఈ పిండిలో కలుపుతారు. ఆ తర్వాత ఇందులో తగినన్ని నీళ్లు కలిపి ముద్దగా చేస్తారు. అనంతరం యంత్రాల ద్వారా ఈ పిండిని మరలా బియ్యంగా మారుస్తారు. ఇలా తయారు చేసిన బియ్యాన్ని ఫోర్టిఫైడ్ రైస్?గా వర్ణిస్తారు. 100 కేజీల సాధారణ బియ్యంలో ఒక కేజీ ఫోర్టిఫైడ్? రైస్?ను మిక్స్ చేయడంతో అవి తినే వారికి పోషక విలువలు సమృద్ధిగా అందుతాయి.

## ఇందిరమ్మ ఎల్ఐజీ ఇళ్ల లబ్ధిదారులకు గుడ్‌న్యూస్

# ఈ వారంలోనే మంజూరు పత్రాలు

హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ టవర్లలోని ఫ్లాట్ల కేటాయింపు ప్రక్రియ పారదర్శకంగా జరుగుతోందని హౌసింగ్ బోర్డ్ వైస్ ఛైర్మన్ వి.పి. గౌతమ్ తెలిపారు. ఇళ్లు ఇప్పిస్తామని చెప్పే మధ్యవర్తుల మాటలు నమ్మి డబ్బులు ఇవ్వద్దని గౌతమ్ సూచించారు. లాటరీలో ఎంపికైన 7,340 మందిలో 6,643 క్షేత్రస్థాయి పరిశీలన పూర్తయిందని, ఇప్పటి వరకు 5,521 మందిని అర్హులుగా తేల్చినట్లు తెలిపారు. ఈ వారంలో మిగతా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసి కేటాయింపు పత్రాలు ఇవ్వనున్నట్లు గౌతమ్ వెల్లడించారు. లక్కీడ్రాలో ఎంపికైన అభ్యర్థులు తమకు ఇల్లు కేటాయిస్తారో లేదా అనే ఆందోళనకు గురికావాల్సిన అవసరం లేదని ఆయన భరోసా ఇచ్చారు.



**మధ్యవర్తుల మాయమాటలు నమ్మవద్దు**

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక పూర్తి పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొనసాగుతోందని వీపీ గౌతమ్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియను ఆసరాగా చేసుకుని కొందరు మధ్యవర్తులు మభ్యపెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు, డబ్బులు వసూలు చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. గృహాల కేటాయింపు ప్రక్రియలో మధ్యవర్తులు లేదా ఇతర వ్యక్తులకు ఎలాంటి పాత్ర లేదన్నారు. లబ్ధిదారులు ఎవరికీ లంచం, కమీషన్ లేదా ఇతర రూపంలో డబ్బులు చెల్లించవద్దని సూచించారు. గృహానికి సంబంధించిన మొదటి విడత మొత్తాన్ని చెల్లించాల్సిన అధికారిక బ్యాంకు ఖాతా వివరాలు, చెల్లించాల్సిన మొత్తం, చెల్లింపు గడువు ఇతర సూచనలను కేటాయింపు పత్రంతోపాటే అధికారికంగా తెలియజేస్తామని ఆయన పేర్కొన్నారు.

**ఎవరైనా డబ్బులు అడిగితే ఫిర్యాదు చేయండి**

గృహాలు మంజూరు చేయిస్తామని ఎవరైనా డబ్బులు అడిగినా లేదా అనధికారిక ఖాతాలకు చెల్లించాలని కోరినా వెంటనే తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారులకు లేదా పోలీసులకు సమాచారం అందించాలని హౌసింగ్ బోర్డు వీవీ గౌతమ్ సూచించారు. ఇటువంటి అక్రమాలకు పాల్పడే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లబ్ధిదారులు గృహాల కేటాయింపు, క్షేత్రస్థాయి పరిశీలన, కేటాయింపు పత్రాలు, మొదటి విడత చెల్లింపు తదితర అధికారిక సమాచారం కోసం తెలంగాణ హౌసింగ్ బోర్డు వెబ్‌సైట్ tghb.telangana.gov.in? ను సందర్శించవచ్చని, లేదా కాల్ సెంటర్ నంబరు 040-24603572ను సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. తెలంగాణ హౌసింగ్ బోర్డు అధికారికంగా జారీ చేసే ప్రకటనలు, కేటాయింపు పత్రాలు సంబంధిత అధికారుల సూచనలను మాత్రమే నమ్మాలని ఆయన లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.

**ఇళ్ల పథకానికి ఎంపిక కాని వారికి డిపాజిట్ చెల్లింపు**

ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపిక కాని దరఖాస్తుదారులకు వారు చెల్లించిన రూ.10 వేల మొత్తాన్ని హౌసింగ్ బోర్డు వారి ఖాతాలో వేయనుందని బోర్డు వర్గాలు తెలిపాయి. ఇళ్లకు అప్లై చేసే సమయంలో ఒక్కో దరఖాస్తుదారుడు రూ.10 వేలు ధరావతుగా చెల్లించిన విషయం తెలిసిందే. రెవెన్యూ, రవాణా, జీహెచ్ఎంసీ తదితర శాఖల నుంచి తెప్పించుకున్న రిపోర్టుల ఆధారంగా హౌసింగ్ బోర్డు 360 డిగ్రీల ఎంక్వైరీ పేరిట వడపోసి తొలి విడతలోనే చాలా మందిని ఈ పథకానికి అనర్హులుగా తేల్చింది. 16 నియోజకవర్గాలకు మొత్తం 60,720 దరఖాస్తులు రాగా వాటిని పరిశీలించి సుమారు 40 వేల మందిని అనర్హులుగా తేల్చినట్లు తెలిసింది. ఇప్పుడు వీరందరికీ డబ్బులను తిరిగి తమ ఖాతాల్లో జమ చేయనుంది.

## పోలీస్? కస్టడీకి ఆర్మీ ఆయుధాల చోరీ కేసు నిందితుడు

# పూర్తి నెట్‌వర్క్‌పై ఆరా తీయనున్న పోలీసులు

సికింద్రాబాద్ బొల్లారం కంటోన్మెంట్‌లోని మద్రాస్ రెజిమెంట్‌లో ఆర్మీ ఆయుధాల చోరీ కలకలం రేపిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారం వెలుగుచూసిన వెంటనే అప్రమత్తమైన ఆర్మీ, పోలీసులు, నిఘా వర్గాలు రంగంలోకి దిగాయి. ఎట్టకేలకు చోరీకి గురైన 10 రోజుల అనంతరం ఆయుధాలను ఇటీవల స్వాధీనం చేసుకోవడంతోపాటు నిందితుడిని కూడా అరెస్ట్ చేశారు. ఈ కేసును మరింత లోతుగా విచారించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు.



**15వ తేదీ నుంచి పోలీస్ కస్టడీ**

ఇందులో భాగంగా ఆయుధాల కేసు ప్రధాన సూత్రధారిగా ఉన్న నిందితుడు మల్లేశ్?ను సికింద్రాబాద్? కోర్టులో హాజరుపరిచారు. కోర్టు నిందితుడికి 7 రోజులపాటు పోలీస్? కస్టడీకి అనుమతి ఇస్తూ నిర్ణయం తీసుకుంది. కోర్టు ఆదేశాలతో ఈనెల 15వ తేదీ నుంచి వారం రోజులపాటు నిందితుడిని పోలీసులు విచారించనున్నారు.

**అసలు కుట్రదారులెవరు :**

పటిష్ఠ భద్రత ఉన్న ప్రాంతం నుంచి ఏకంగా ఆర్మీ ఆయుధాలనే చోరీ చేయడంపై పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేయనున్నారు. ఈ ఘటన వెనుక ఉన్న అసలు కుట్రదారులు ఎవరు? దీని వెనుక ఉన్న ముఠా నెట్?వర్క్? ఏంటి? ఆయుధాలను ఎవరికి ఇవ్వాలనుకున్నారు? వంటి వివరాలను రాబట్టనున్నారు. కేవలం ఒకే కోణంలో కాకుండా, కేసులోని అనుమానితులనూ నిందితుడు మల్లేశ్‌తో ముఖాముఖి కూర్చోబెట్టి ఉమ్మడిగా విచారించాలని పోలీసులు ప్లాన్ చేస్తున్నారు. నిందితుల వాంగ్మూలాల్లోని తేడాలను బట్టబయలు చేస్తూ అసలు నిజాలను తెలుసుకొనేందుకు పక్కా ప్రణాళికతో వ్యవహరించనున్నారు.

**లోపలి వ్యక్తుల హస్తం ఉందా?**

అత్యంత భద్రత కలిగిన ప్రాంతం నుంచి ఆర్మీ ఆయుధాలను బయటకు తీసుకురావడం వెనుక లోపలి వ్యక్తుల హస్తం ఉందా? చోరీ వెనుక మొత్తం ఎంతమంది ఉన్నారనే వివరాలను పోలీసులు తమ దర్యాప్తులో భాగంగా నిగ్గు తేల్చనున్నారు. నిందితుడు మల్లేశ్? నుంచి లభించే ఆధారాల ఆధారంగా లోతైన దర్యాప్తు చేపట్టాలని నిర్ణయించారు.
ఈ మొత్తం దర్యాప్తులో వెలుగులోకి వచ్చే అన్ని వివరాలను ఎన్?ఐఏ సహా ఇతర దర్యాప్తు సంస్థలకు అందించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. ఈ నెల 15 నుంచి ప్రారంభమయ్యే పోలీస్? కస్టడీలో భాగంగా మరిన్ని కీలక వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

## ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం

-మొదటిపేజీ తరువాయి

రోశయ్య గుర్తించారని పేర్కొన్నారు. అసెంబ్లీలో దూకుడుగా మాట్లాడుతుంటే ఆవేశం తగ్గించుకోవాలని చెప్పారని, ఆవేశానికి ఆలోచన తోడయితే భవిష్యత్ ఉంటుందని రోశయ్య సలహా ఇచ్చారని గుర్తు చేసుకున్నరు. రోశయ్య ఎవరినైనా విమర్శిస్తారు కానీ దూషించరని కొనియాడారు. రోశయ్య విగ్రహం హైదరాబాద్‌లో ఉండాలని నిర్ణయించామని, హైదరాబాద్‌తోనే తన అనుబంధం ముడిపడి ఉందని రోశయ్య చెప్పేవారని సీఎం వెల్లడించారు.
ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారన్న రేవంత్ రెడ్డి కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చామని అన్నారు. ఆర్థికలావాదేవీల్లో సలహాల కోసం ఆర్యవైశ్యులనే అడుగుతారని, సీఎంలు ఎంతమంది మారినా ఆర్థికమంత్రిగా రోశయ్యనే ఉన్నారని, రోశయ్య దూరదృష్టి వల్లే తెలంగాణకు మిగులు బడ్జెట్ వచ్చిందని కొనియాడారు. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలమని సూచించారు. ఆర్యవైశ్యుల బిడ్డ గాంధీ అంటే ప్రపంచంలో తెలియనివారు లేరని, ఆంధ్ర రాష్ట్ర కోసం ప్రాణత్యాగం పొట్టి శ్రీరాములు ఆర్యవైశ్యుడేనని గుర్తు చేశారు.
"ఆర్యవైశ్యులు ఆర్థిక క్రమశిక్షణ కలిగిన వారు. కాంగ్రెస్ హయాంలో గల్లాపెట్టె వ్యవహారం ఆర్యవైశ్యులకే ఇచ్చాం. ఆర్యవైశ్య భవన నిర్మాణానికి సహకరిస్తా. ఆర్యవైశ్యుల సమస్యలు నేను పరిష్కరిస్తాను. ఆర్యవైశ్యులు కలిసికట్టుగా ఉంటేనే బలం. ఆర్యవైశ్యులు సౌమ్యులు, ఆత్మాభిమానం కలిగిన వారు. పేదరికం ఉన్నా ఆర్యవైశ్యులు కడుపులో దాచుకుంటారు. ఆర్యవైశ్యులు ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుస్తున్నారు"

## రేవంతన్న మాస్ లీడర్

మంత్రివర్గం నుంచి బర్తరఫ్ తర్వాత, వరంగల్‌లో తొలిసారి కొండా సురేఖ, కొండా మురళి కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్?రెడ్డి లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని తానేనని కొండా సురేఖ తెలిపారు. రేవంత్‌రెడ్డి రైతుల కోసం పాదయాత్ర చేశారని, అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, తనకు మంత్రి పదవి వచ్చిందన్నారు. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించానన్నారు.

**అల్లర్లు చేద్దామంటే వద్దన్నాను**

మంత్రి పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదని, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారని బాధ ఉందని కొండా సురేఖ అన్నారు. మంత్రి పదవి నుంచి తొలగించిన అనంతరం అల్లర్లు చేయాలని కొందరు ఫోన్? చేశారని కొండా సురేఖ వెల్లడించారు. కానీ తాను వారిని వారించానని వివరించారు. అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడి ఉండాలని కార్యకర్తలకు చెప్పానని, అండగా ఉన్నందుకు వారికి ధన్యవాదాలని చెప్పారు.

**మళ్లీ మంత్రినవుతా**

పదవులు ఇవాళ ఉంటాయి, రేపు పోతాయన్న సురేఖ, ప్రజల్లో చిరస్థాయిగా ఉండటమే తమ లక్ష్యమన్నారు. ప్రస్తుతం అవకాశవాద రాజకీయాలు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. మంత్రి పదవి పోయిందని ఇంట్లో కూర్చోబోమని, ప్రజల్లోనే ఉంటామని, మున్సిపల్ ఎన్నికల్లో అన్నీ సీట్లు గెలుస్తామని సురేఖ స్పష్టం చేశారు. ఎవరు ఎంత ప్రయత్నం చేసినా వరంగల్? ఈస్ట్? నుంచి తనకే టికెట్? వస్తుందని కొండా సురేఖ ధీమా వ్యక్తం చేశారు. మళ్లీ ప్రభుత్వంలోకి వస్తామని, తాను మరోసారి మంత్రి పదవి చేపడతానన్నారు. 'రేవంతన్న లాంటి మాస్ లీడర్ కాంగ్రెస్‌కు అవసరమని చెప్పిన మట్నదటి వ్యక్తిని నేను. అదృష్టవశాత్తు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది, నాకు మంత్రి పదవి వచ్చింది. ఎలాంటి తప్పులు చేయకుండా మంత్రి బాధ్యతలు నిర్వర్తించాను. పదవి నుంచి తొలగించినందుకు బాధ లేదు, కానీ అకారణంగా పదవి నుంచి తొలగించారనే బాధ ఉంది' తాము నమ్మిన రాజశేఖర్‌రెడ్డి కోసం గతంలో మంత్రి పదవికి రాజీనామా చేశానని గుర్తు చేశారు. గతంలో కొంతమంది తమకు టికెట్ రాకుండా చేశారని, అప్పుడు కాంగ్రెస్‌లో టికెట్ రాకపోతే, కేసీఆర్ పిలిచి వరంగల్ ఈస్ట్ టికెట్ ఇచ్చారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్? తమకు అవకాశం ఇచ్చినందుకు నాడు మంత్రిగా ఉన్న వ్యక్తిని ఓడించామన్నారు. నాడు వరంగల్ ఈస్ట్‌లో తాము గెలిచినందునే ప్రజలు ప్రశాంత జీవితం గడిపారని, కొండా మురళి ఉన్నారనే ధైర్యంతో వరంగల్ ఈస్ట్ ప్రజలు ఉండేవారన్నారు. అక్కడ నుంచి పరకాల వస్తే ప్రజలు ఆదరించారన్నారు.

## భారతీయ భాషలు దేశ సాంస్కృతిక వారసత్వానికి ప్రతీకలు

-మొదటిపేజీ తరువాయి

సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు. భాషలు ప్రజలను అనుసంధానిస్తూ పరస్పర అవగాహన, సౌభ్రాతృత్వాన్ని పెంపొందిస్తాయని, భాషా వైవిధ్యాన్ని గౌరవించడం ద్వారా జాతీయ సమైక్యత మరింత బలోపేతం అవుతుందని గవర్నర్ ఆకాంక్షించారు.

## జాగ్రత్త! ఎల్‌ఈడీ లైట్లు మీ కళ్లను ఇలా దెబ్బతీస్తున్నాయి!




చీకటి పడగానే కొన్ని ఆటో రిక్షాలు, లారీలపై ఉండే ఎల్‌ఈడీ లైట్లు మిరుమిట్లు గొలిపే కాంతి కనిపిస్తుంది. ఈ వాహనాలు ముందు, వెనుక రెండు వైపులా ప్రకాశవంతంగా మెరుస్తాయి. వాటి వెనుక ప్రయాణించే వాహనదారులకు ఈ తీవ్రమైన కాంతి వల్ల దృష్టికి ఇబ్బంది కలిగి అనేక సమస్యలు ఎదురవుతాయి. వాస్తవానికి ఇలాంటి లైటింగ్ ప్రదర్శనలు చట్టవిరుద్ధం. అలంకరణ కోసం వాహనాలపై అమర్చిన ఎల్?ఈడీ లైట్ల నుంచి వెలువడే కాంతి ఇతర వాహనదారులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తుంది. ఈ ఎల్?ఈడీ లైట్లు అమర్చిన వాహనం వెనుక ప్రయాణించడానికి ఎవరూ సాహసించకపోవడమే. దాని వల్ల కలిగే అసౌకర్యం ఎంత తీవ్రమైనదో తెలియజేస్తుంది. ఈ లైట్ల వల్ల కంటికి సంబంధించిన అనేక సమస్యలు తలెత్తవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. నీలిరంగు లైట్లు సాధారణంగా అంబులెన్స్‌లపై, అలాగే పోలీస్ కార్లు, ఫైర్ ట్రక్కుల వంటి అత్యవసర వాహనాలపై కనిపిస్తాయి. అయితే ఇప్పుడు వాటిని హైదరాబాద్? రోడ్లపై తిరిగే ఆటో రిక్షాలు, లారీలు, కార్లపై కూడా అమర్చుతున్నారు. ఈ ఎల్?ఈడీల నుంచి వెలువడే నీలిరంగు కాంతి తాత్కాలికంగా దృష్టిని దెబ్బతీస్తుంది. ఈ సమస్యను బ్లైండింగ్ గ్లేర్? లేదా డిజేబిలిటీ గ్లేర్ అని పిలుస్తారు. ఈ ఎల్‌ఈడీ కాంతి కంటిపై పడినప్పుడు, కనుపాప సంకోచిస్తుంది. దీనివల్ల దృష్టి స్పష్టత అకస్మాత్తుగా తగ్గిపోతుంది. కొన్ని క్షణాల పాటు దృష్టి మసకబారుతుంది. ఇది ప్రధాన రహదారులపై లేదా రద్దీగా ఉండే ట్రాఫిక్‌లో జరిగితే, ప్రమాదాలకు దారితీయవచ్చు. దృష్టి నరాలపై పడి ఒత్తిడి అలసట, తలనొప్పికి కారణమవుతుంది. మైగ్రేన్‌ల వంటి సమస్యలను మరింత తీవ్రతరం చేయగలదు.

మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది

నీలి కాంతి దాని నిర్దిష్ట తరంగదైర్ఘ్య లక్షణాల కారణంగా గాలిలో మరింత తీవ్రంగా చెదరుతుంది. ఇది కనుగుడ్డు లోపల కూడా ఇలాంటి ప్రభావాన్నే చూపుతుంది. ముందున్న దృశ్యాన్ని అస్పష్టం చేసి, వస్తువులు మసకగా లేదా మేఘావృతంగా కనిపించేలా చేస్తుంది. నీలి కాంతికి తరచుగా గురికావడం నిద్రకు కారణమయ్యే హార్మోన్ అయిన మెలటోనిన్ ఉత్పత్తిని నిరోధిస్తుంది. ఇది మానసిక ఒత్తిడి, అలసట, కంటి చికాకుకు దారితీయవచ్చు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
14 సెప్టెంబర్ 2026

## సంపాదకీయం

# ఏఐతో మానవాళి ప్రాణాలకే ముప్పు

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అన్ని రంగాల్లో విరివిగా వినియోగిస్తున్న సాంకేతిక పరిజ్ఞానం ఇది. తక్కువ వ్యవధిలోనే వ్యవసాయం, విద్య, వైద్యంతో పాటు పారిశ్రామిక, ఉత్పత్తి, రవాణా, మార్కెటింగ్ ఇలా అన్ని రంగాల్లోకి ప్రవేశించింది. కొన్ని కంపెనీలైతే ఏఐ సాంకేతికతను భారీ స్థాయిలో వినియోగిస్తున్నాయి. ఇక భవిష్యత్ అంతా ఏఐ ఏలుతుందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆంత్రోపిక్ సంస్థకు చెందిన ఇవాన్ హుబింగర్ ఆందోళనకర విషయాలు వెల్లడించారు. వచ్చే దశాబ్ద కాలంలో ఏఐ కారణంగా సుమారు 10% మంది ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ప్రముఖ ఏఐ సంస్థకు చెందిన వ్యక్తి ఈ తరహా వ్యాఖ్యలు చేయడం చర్చనీయాంశంగా మారింది. మరి, నిజంగానే ఏఐ వల్ల ప్రాణాలకు ముప్పు ఉందా? ఇవాన్ వ్యాఖ్యల వెనక కారణాలు ఏంటి? ఏఐ వినియోగంపై ఎలాంటి నిబంధనలు అవసరం? వంటివి ఈ కథనంలో తెలుసుకుందాం. ఈ ప్రపంచంలో కృత్రిమ మేధ గురించి వినని వారంటూ ఉండరు. చాలా మంది ఈ సాంకేతికతపై అవగాహన పెంచుకున్నారు. పెంచుకుంటున్నారు. ఉద్యోగంతో పాటు నిత్య జీవితంలోనూ విరివిగా వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే చాలా వరకు ఏఐ టూల్స్ అందుబాటులోకి వచ్చాయి. అంతర్జాతీయ కంపెనీలూ ఏఐ మోడల్స్ తయారు చేయడంపై దృష్టి సారిస్తున్నాయి. ఎప్పటికప్పుడు వాటిని అప్‌డేట్ చేస్తూ, నిత్య జీవితంలో వాటిని ఉపయోగించేలా అభివృద్ధి చేస్తున్నాయి. అందుకే, ప్రస్తుతం ఏ యాప్‌లో చూసినా ఏఐ ఫీచర్ కనిపిస్తోంది. ఇలాంటి తరుణంలో ఏఐ మనుషుల ప్రాణాలకు ముప్పుగా మారే ముప్పు ఉందని నిపుణులు హెచ్చరిస్తుండడం ఒకింత ఆందోళనకు గురి చేస్తోంది. ఏఐ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తీరుపై ప్రముఖ ఏఐ సంస్థ ఆంత్రోపిక్ సంస్థకు చెందిన ఇవాన్ హుబింగర్ ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే దశాబ్ద కాలంలో కృత్రిమ మేధ వల్ల సుమారు 10 శాతానికిపైగా మనుషులు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది అన్నది ఆయన వ్యాఖ్యాల సారాంశం. ఏఐ తనను తాను మెరుగుపరుచుకునే స్థాయికి చేరితే మాత్రం సమస్య తీవ్రత మరింతగా ఉండొచ్చన్న అభిప్రాయం వ్యక్తం చేశారు హుబింగర్. సాధ్యమైనంత వరకు ఆంత్రోపిక్ దీనిని ఎదుర్కొనేందుకు కృషి చేస్తుందని చెప్పారు. ఏఐ అభివృద్ధికి తగ్గట్లుగా అదే స్థాయిలో భద్రతాపరమైన చర్యలు కొనసాగడం లేదన్నదే ప్రధాన ఆందోళన. ప్రస్తుతం ఆయన ఆంత్రోపిక్ సంస్థలో ఉత్తమ భద్రతా పరిశోధకులుగా ఉన్నారు. అలాంటి వ్యక్తి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంపై ఈ తరహా వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా అనేక అనుమానాలకు తావిస్తోంది. ఐతే, ప్రస్తుతానికి ఈ ముప్పు తక్కువగానే ఉందని ఆయన తెలిపారు. కానీ, భవిష్యత్‌లో పరిస్థితులు తీవ్రంగా ఉంటాయనే విషయాన్ని మాత్రం స్పష్టం చేశారు. ఓపెన్ ఏఐ ప్రధాన శాస్త్రవేత్త జాకబ్ పచోచ్కి కూడా ఈ తరహా విషయాలనే వెల్లడించారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏఐ టెక్నాలజీపై ఆందోళన వ్యక్తం చేశారు. మానవుల చేతుల్లోనే ఏఐ నియంత్రణ ఉండాలని స్పష్టం చేశారు. సమస్య తీవ్రరూపం దాల్చకముందే తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నది ఆయన వెల్లడించిన మరో అభిప్రాయం. వీళ్లిద్దరు మాత్రమే కాదు, కృత్రిమ మేధ పురోగతిపై ఈ తరహా వ్యాఖ్యలు చేసిన ప్రముఖులు లెక్కకుమిక్కిలి ఉన్నారు. ఏఐ వినియోగంపై సానుకూలతల గురించి ప్రస్తావిస్తూనే, ప్రతికూల అంశాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాస్తవంగా చెప్పాలంటే ఏఐ వినియోగం ఊహించిన దాని కంటే ఎక్కువగా ఉంది. మనకు తెలిసినంత వరకు చాట్‌జీపీటీ, గూగుల్ జెమినై, క్లౌడ్, మెటా ఏఐ, గ్రోక్, పర్ ప్లెక్సిటీ, డీప్ సీక్ వంటి మోడల్స్ వినియోగిస్తున్నాం. కానీ, సాంకేతిక వినియోగం పెరుగుతున్న కొద్దీ రోజుకో రకం ఏఐ చాట్‌బాట్‌లు అందుబాటులోకి వస్తున్నాయి. అవసరాలకు తగ్గట్టుగా వాటిని అప్‌డేట్ చేస్తున్నారు. సరిగ్గా ఈ విషయమే సమస్యకు కారణం అవుతుందనేది ఏఐ ఎక్స్‌పర్ట్స్ చెబుతున్న విషయం. ఏఐ వ్యవస్థలు వాటంతట అవే పనులు చేసే సామర్థ్యం పెరగడమే ఆందోళనలకు కారణం. అలాగే, దీని ద్వారా హ్యాకింగ్, సైబర్ నేరాలు, డీప్‌ఫేక్ వంటివి సులభం అవుతాయనే అనుమానాలూ ఉన్నాయి. తగిన నియంత్రణ లేకపోతే భవిష్యత్తులో ఏఐని అదుపు చేయడం కష్టమవుతుండొచ్చు. ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏఐ చాట్‌బాట్‌లు ఎంత వేగంగా పని చేస్తున్నాయో చూస్తూనే ఉన్నాం. ఏదైనా విషయాన్ని అడిగితే దానికి సంబంధించిన సమాచారాన్ని క్షణాల వ్యవధిలో అందిస్తున్నాయి. పెద్ద ప్రాజెక్టులనూ తక్కువ సమయంలోనే పూర్తి చేస్తున్నాయి. ఐతే, భవిష్యత్‌లో వాటంతట అవే వినియోగదారుల అవసరాలు తెలుసుకుని, అవే ప్రశ్నలు వేసుకుని, అవే సమాధానాలు ఇస్తాయి. అంటే ఓ వ్యక్తి ఒక విషయం చెబితే చాలు ఆలోచనకు తగ్గట్టుగా పూర్తి సమాచారాన్ని అందిస్తాయి. ఇంకో ప్రశ్న వేయడానికి ఆస్కారం లేకుండా మొత్తం చెప్పేస్తాయి. ఇటీవల అందుబాటులోకి వచ్చిన జీపీటీ–6 ఆస్ట్రా అలాంటిదే. దీన్ని ఆర్టిఫిషియల్ జెనరల్ ఇంటెలిజెన్స్– అని నిపుణులు చెబుతున్నారు. ఇది. ఏఐ మాదిరిగా వేగంగా చేయడంతో పాటు మన తరఫున అదే ఆలోచిస్తుంది. కావాల్సిన అంశాలను నేర్చుకుంటుంది. సమస్యలను పరిష్కరించి, అవసరమైన పనులను స్వతహాగా చేయడంతోపాటు సొంతగా నిర్ణయాలు తీసుకుంటుంది. ఫలితంగా మనుషుల ఆలోచనా శక్తి, సృజనాత్మకత తగ్గిపోయే ప్రమాదం ఉందని సాంకేతిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజురోజుకు ఏఐ మోడల్స్ వినియోగించేవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పలు గణాంకాల ప్రకారం దాదాపు 1 బిలియన్ వరకు రెగ్యులర్‌గా ఏఐ చాట్‌బాట్‌లు వినియోగి స్తున్నారు. కొందరైతే తమ అవసరాలతో పాటు ఉద్యోగ పనులకు రెండు మూడు చాట్‌బాట్‌లు ఉపయోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు సంస్థలు సొంతగా ఏఐ చాట్‌బాట్‌లు తయారు చేసుకునే ప్రయత్నాలు వేగవంతం చేస్తున్నాయి. సుమారు 10 సంస్థల్లో 9 సంస్థలు కనీసం ఒక బిజినెస్ ఫంక్షన్‌లో కృత్రిమ మేధను క్రమం తప్పకుండా ఉపయోగిస్తున్నాయని మెకాన్సీ 2026 గ్లోబల్ ఏఐ సర్వే వెల్లడించింది. దీన్ని బట్టి ఏఐ వినియోగం ముమ్మందు ఏ స్థాయిలో ఉండనుందనేది అర్థం చేసుకోవచ్చు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ ఇంతటి ప్రమాదకరంగా మారుతున్న తరుణంలో దానిని నియంత్రించాల్సిన అవసరం ఉందని సాంకేతిక నిపుణులు సూచిస్తున్నారు. అందుకోసం ప్రపంచ దేశాలు ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి. ఏఐ వినియోగం, అందించే సమాచారం, భద్రతా వ్యవస్థ వంటి విషయాలపై కఠిన నిబంధనలు రూపొందించాలి. చాట్‌బాట్‌ల వినియోగం మనుషులు అవసరాల మేరకు పరిమిత స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకోవాలి. ముఖ్యంగా ఏఐ సంస్థలు ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించాలి. అప్పుడే సమస్యకు పరిష్కారం లభించే అవకాశం ఉంది. అందులో భాగంగానే ఇటీవల అమెరికాలో 1,300 మంది ఏఐ రంగ నిపుణులు. ఏఐ వ్యవస్థలు సమాజానికి ముప్పుగా మారకుండా అంతర్జాతీయ స్థాయిలో భద్రతా నిబంధనలు తీసుకురావాలని లేఖలో విజ్ఞప్తి చేశారు. ఈ ప్రయత్నానికి యూఎస్ ప్రభుత్వం మద్దతు ఇవ్వాలని కోరారు. ఆ లేఖపై ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన అగ్రశ్రేణి ఏఐ ల్యాబ్స్, ఐటీ కంపెనీలకు చెందిన పరిశోధకులు, ఇంజినీర్లు, ఉద్యోగులు సంతకం చేశారు. ఇప్పటికే ఏఐ ఆందోళనకర విషయంగా మారింది. ఉద్యోగాల కోతలు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులను భయపెడుతున్నాయి. ట్రూఅప్ సంస్థ ప్రకారం 2025 మొత్తంమీద 2,45,000కు పైగా టెక్ ఉద్యోగులు ఉపాధి కోల్పోయారు. 2026లో ఇప్పటివరకు ఏకంగా 1,75,000కు పైగా టెక్ ఉద్యోగాలు కోతకు గురయ్యాయి. ఇంకా నాలుగు నెలల సమయం ఉంది. ఆంతలోనే ఈ స్థాయిలో ఉద్యోగాల కోత ఉండటం పట్ల టెక్ రంగంలోని ఉద్యోగులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చైనాను ఉదాహరణగా తీసుకుంటే అక్కడ ఏఐ ద్వారా మిషన్లు ఆటోమేషన్ వ్యవస్థలో నడుస్తున్నాయి. మనుషులు అవసరం పూర్తిగా తగ్గిపోయింది. నిపుణులు తప్ప సాధారణ వ్యక్తులకు ఉద్యోగాలు లభించడం కష్టంగా మారింది. ముమ్మందు ప్రపంచవ్యాప్తంగా కూడా ఇదే పరిస్థితులు రాను న్నాయి. ఈ తరుణంలో ఏఐ వ్యవస్థలను నియంత్రిచేలా అంతర్జాతీయ సంస్థలు చర్యలు తీసుకోవాల్సిన అవవరం ఉందని సాంకేతిక రంగ నిపుణులు సూచిస్తున్నారు.

# వానాకాలంలోనూ ఇవేం ఎండలు

మరో 20రోజుల్లో వర్షాకాలం ముగియనుంది. అయినా ఒకటీ రెండు సార్లు కురవడం తప్ప వానల జాడే లేదు. పైగా వేసవిని తలపిస్తూ ఎండలు మండిపోతున్నాయి. ఉదయం, రాత్రి తేడా లేకుండా ఒకటే ఉక్కపోత. బెంగళూరులో అయితే సెప్టెంబర్ ఉష్ణోగ్రతలు 75ఏళ్ల రికార్డుకు చేరువయ్యాయి. ఇదీ దేశంలోని అనేక ప్రాంతాల్లో ప్రస్తుతం వాతావరణ పరిస్థితి. ఎల్‌నినో ప్రభావం ఈసారి తీవ్రంగానే ఉంటుందన్న శాస్త్రవేత్తల హెచ్చరికలు నిజమై ప్రకృతిలో అనూహ్య మార్పులు కొనసాగుతున్నాయి. మరి వాతావరణం ఇలాగే కొనసాగితే పరిస్థితి ఏమిటి. దెబ్బతిన్న వ్యవసాయం, కొనసాగుతున్న నీటి కొరతకు ప్రత్యామ్నాయం ఏమిటి. అసలు పరిస్థితులు కుదుటపడతాయా.



**అన్ని రాష్ట్రాల్లోనూ అధిక వేడి :** మనిషి మనుగడను నిర్ణయించేది ప్రకృతి. అది బాగుంటేనే మనుషులూ బాగా ఉంటారు. కాని గత కొంత కాలంగా ప్రపంచవ్యాప్తంగా ప్రకృతిలో అనూహ్య మార్పులు సంభవిస్తున్నాయి. కాలాలు సహజత్వం కోల్పోతున్నాయి. తుపాన్లు, కరవులు, అధిక ఎండలు, అధిక చలి, క్లౌడ్ బరస్ట్‌లు సాధారణ విషయంగా మారిపోయాయి. భారత్ కూడా అందుకు అతీతం కాదు అన్నట్లు ఉంది ప్రస్తుతం పరిస్థితి. వర్షాకాలం ప్రారంభమై 3నెలలు దాటినా వానలు అంతంతమాత్రంగానే కురుస్తున్నాయి. ఉత్తర భారతంలోని కొన్ని ప్రాంతాలు మినహా దేశంలో ఒక్కటంటే ఒక్కటి కూడా గట్టి వర్షమే కురవలేదు. పైగా అనేక ప్రాంతాల్లో వేసవిని తలపిస్తూ ఎండలు మండిపోతున్నాయి. ప్రజలు ఉక్కపోతతో అల్లాడిపోతున్నారు. మే మాసం చివరి నాటికి ముగియాల్సిన వేసవికాలం ఇంకా అలాగే కొనసాగుతుందా అన్నట్లు ఎండలు చుర్రుమనిస్తు న్నాయి. తెలుగు రాష్ట్రాలనే తీసుకుంటే సాధారణంగా సెప్టెంబర్‌లో పగటి ఉష్ణోగ్రతలు 31డిగ్రీల నుంచి 34డిగ్రీల మధ్య ఉంటాయి. కానీ కొన్ని ప్రాంతాల్లో 39డిగ్రీల వరకు నమోదవుతూ ఉండడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. దేశంలో ప్రస్తుతం ఎండలు ఎంతలా మండిపోతున్నాయో అని చెప్పడానికి కర్ణాటక రాజధాని బెంగళూరు ఉదాహరణ. ఇక్కడ సెప్టెంబర్ ఉష్ణోగ్రతలు దశాబ్దాల నాటి రికార్డులకు చేరువవుతున్నాయి. బెంగళూరులో సెప్టెంబర్ 6న 32.2డిగ్రీల ఉష్ణోగ్రత నమోదుకాగా, ఆ మరుసటి రోజు 31.9డిగ్రీలు నమోదైంది. బెంగళూరులో సెప్టెంబర్‌లో అత్యధిక ఉష్ణోగ్రత 1951లో నమోదైంది. ఆ నెల సెప్టెంబర్ 16న 33.3డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. అంటే 75ఏళ్ల రికార్డుకు చేరువైనట్లు లెక్క. రాబోయే కొన్ని రోజులు కూడా బెంగళూరులో ఇదే తరహా వేడి వాతావరణ పరిస్థితులు ఉంటాయని వాతావరణ శాఖ తెలిపింది. ఒక్క బెంగళూరు అనే కాదు కర్ణాటక అనేక ప్రాంతాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

### వర్షాకాలంలోనూ వేసవి ఉష్ణోగ్రతలు నమోదు

సెప్టెంబర్‌లో నమోదవుతున్న అసాధారణ ఉష్ణోగ్రతలకు తెలుగు రాష్ట్రాలు కూడా అతీతం కాదు. మంగళవారం హైదరాబాద్‌లో 36 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. సాధారణంగా హైదరాబాద్‌లో వేసవి ఉష్ణోగ్రతలు అత్యధికంగా 43–44డిగ్రీల వరకు నమోదవుతుంటాయి. కాని మంగళవారం నమోదైన ఉష్ణోగ్రతలు వేసవికి కాస్త చేరువయ్యాయి. రోడ్ల మీద నడుస్తున్న ప్రజలు ఎండ వేడికి అల్లాడితే, ఇళ్లలో ఉన్నవారు తీవ్ర ఉక్కపోతకు గురయ్యారు. ఉదయం ఎండల ప్రభావం హైదరాబాద్‌లో మంగళవారం రాత్రి కూడా కనిపించింది. వేడి పరిస్థితుల వల్ల రాత్రి కూడా ఉక్కపోత అల్లాడించింది. సెప్టెంబర్ నెల ప్రారంభమైనపుడు హైదరాబాద్‌లో మొదట్లో వాతావరణం కాస్త మేఘావృతమై ఉండేది. కాని గత రెండు మూడు రోజుల్లోనే ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. హైదరాబాద్ ఒక్కటే కాదు తెలంగాణలోని పలు ఇతర జిల్లాల్లోనూ సెప్టెంబర్ ప్రారంభమైనప్పటి నుంచి ఉష్ణోగ్రతలు అనూహ్యంగా పెరిగాయి. ఖమ్మం జిల్లాలో వేసవిని గుర్తు చేస్తూ 40డిగ్రీలకు చేరువయ్యాయి. ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెం గ్రామంలో మంగళవారం నమోదైన ఉష్ణోగ్రత 39.4డిగ్రీలు. ఖమ్మం జిల్లాలో 42 ఆటోమెటిక్ వెదర్ స్టేషన్లు ఉండగా 27 కేంద్రాల్లో మంగళవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల నుంచి సాయంత్రం 4గంటల మధ్య 36డిగ్రీల పైచిలుకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. గత నాలుగు రోజులుగా ఖమ్మం జిల్లాలో ఉదయం 9గంటల నుంచే సూర్యుడు నిప్పులు చెరుగుతున్నాడు. తెలంగాణలోని పలు ఇతర జిల్లాల్లోనూ ఎండల పరిస్థితి ఇలాగే ఉంది.

“ఎల్ నినో ప్రభావం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు రుతుపవనాల కాలం అయినప్పటికీ, ఈ ఏడాది వర్షపాతం ఆశించిన స్థాయిలో నమోదు కాలేదు. దీనివల్ల పంటలకు తగినంత నీరు లభించక భారీ నష్టాలు వాటిల్లాయి. వచ్చే వారం వర్షాలు కురుస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నప్పటికీ అవి పంటలకు సరిపోయేంతగా ఉండే అవకాశం లేదు”బిడాక్టర్ దండ రాజిరెడ్డి, ఉపకులపతి, శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం

**అధికవేడితో సతమతమోతున్న రాష్ట్ర ప్రజలు :** ఎక్కువగా తీర ప్రాంతం ఉండే ఆంధ్రప్రదేశ్‌లోని పలు జిల్లాల్లోనూ భానుడి భగభగలు కొనసాగుతున్నాయి. అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 37డిగ్రీలకు చేరువవుతున్నాయి. అనకాపల్లిలో సెప్టెంబర్ 7న అత్యధికంగా 37.7డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. నిత్యం రద్దీగా ఉండే పట్టణ రహదారులు మధ్యాహ్నం 12గంటల నుంచి 3గంటల వరకు నిర్మానుష్యంగా మారుతున్నాయి. ఎండవేడి తగ్గకపోవడంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సెప్టెంబర్‌లో ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని స్థానికులు అంటున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో ఉక్కపోతలు అల్లాడిస్తుండగా కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ కోతలు అధికం అయ్యాయి. ఉక్కపోత, దోమల బెడదతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటి వరకు చెప్పుకున్నవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. దేశంలోని అనేక ప్రాంతాల్లో సెప్టెంబర్‌లో ఎండల పరిస్థితి దాదాపు ఇలాగే ఉంది.

సెప్టెంబర్‌లో ఈ స్థాయి ఎండలకు కారణం దేశమంతా ఆవరించిన ఎల్‌నినో ప్రభావమే. దేశంలో దీని ప్రభావం వల్ల ఈ వానాకాలంలో తీవ్రమైన వర్షాభావ పరిస్థితులు ఉంటాయని కొన్ని నెలల క్రితమే శాస్త్రవేత్తలు హెచ్చరించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు ఎల్‌నినో ప్రభావం ఉంటుందని చెప్పారు. కాని వారి అంచనాలను మించి అనూహ్య వాతావరణ పరిస్థితులు ఏర్పడుతున్నాయి. సెప్టెంబర్‌లో వర్షాలు ఉండవని చెప్పినా తీవ్రమైన ఎండలు ఉంటాయని ఎవరూ అంచనా వేయలేదు. సెప్టెంబర్‌లో రాబోయే కొన్ని వారాల వరకు కూడా ఇదే పరిస్థితులు ఉంటాయని తాజాగా వాతావరణ నిపుణులు చెబుతున్నారు. రాబోయే రెండు మూడు రోజుల్లో పరిస్థితులు మెరుగుపడి కాస్త వానలు కురిసినా ఆ తర్వాత వారాల్లో వర్షాలు కురవడానికి అంతగా అవకాశం లేదని అంటున్నారు. వారి అంచనాలే నిజమైతే అది ఒకింత ఆందోళన కల్గించే అంశమే.

### ఇంకా తగ్గని ఎల్‌నీనో ప్రభావం

ఎల్‌నినోతో తీవ్రమైన ఎండలే కాదు దేశంలో ఇంకా అనేక ప్రతికూలతలు కనిపిస్తున్నాయి. వర్షాలు లేక వ్యవసాయం కుంటుపడింది. వ్యయప్రయాసలకు ఓర్చి పండించిన పంటలు వర్షాభావ పరిస్థితులతో ఎండిపోతున్నాయి. వర్షాలు లేక చెరువులు, కుంటలు, రిజర్వాయర్లలో నీటి నిల్వలు అడుగంటిపోతున్నాయి. దేశంలోని అనేక ప్రాంతాల్లో వ్యవసాయానికి కాదు కదా.తాగునీటికే తీవ్రమైన కొరత ఏర్పడింది. ఎల్‌నినో ప్రభావం వచ్చే ఫిబ్రవరి వరకు ఉండనున్న నేపథ్యంలో పరిస్థితులు మరింత దుర్భరంగా ఉండే అవకాశం ఉంది. నిజంగా ఇవే పరిస్థితులు సెప్టెంబర్ వరకు కొనసాగి వర్షాలు లేకుంటే మాత్రం వ్యవసాయ దిగుబడులు తగ్గి దేశంలో ఆహార భద్రతపై ప్రభావం పడుతుంది. రైతుల ఆదాయం కూడా తగ్గిపోతుంది. అది దేశ ఆర్థిక వ్యవస్థను కూడా దెబ్బతీసే అవకాశం ఉంది. నీటి సంక్షోభం కూడా ఏర్పడే ప్రమాదం ఉంది. కాలాలు మారుతూ తీవ్రమైన ఎండలు విరుచుకుపడుతున్న నేపథ్యంలో ప్రజల ఆరోగ్యం కూడా దెబ్బతినే అవకాశం ఉంది.

ఎల్‌నినో చూపిస్తున్న దుష్పరిణామాలకు ప్రత్యామ్నాయం లేదా అంటే కొంత వరకు ఉంది. ప్రకృతి మార్పులు మనుషుల చేతిలో ఉండవు. ఆ మార్పులకు అనుగుణంగా మనిషి కూడా మారిపోవడమే ప్రత్యామ్నాయం. అందుబాటులో ఉన్న నీరు, ఆహార వనరులను పొదుపుగా వినియోగించుకోవాలి. మారుతున్న కాలానికి అనుగుణంగా ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలి. రాబోయే రోజుల్లో పరిస్థితులు మరింత దుర్భరంగా ఉన్నాయని చెబుతున్నందున భవిష్యత్తుకు అనుగుణంగా ఇప్పటి నుంచే జాగ్రత్తలు తీసుకోవాలి. ఎల్‌నినో ప్రభావాన్ని అధిగమించడానికి ఇంతకు మించిన ప్రత్యామ్నాయాలు లేవు. అయితే మనుషులు తప్పకుండా చేయాల్సిన పని ఒకటి ఉంది. ఎల్‌నినో లాంటి వాటికి కారణం అవుతున్న ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలి. పర్యావరణ పరిరక్షణకు ఇప్పటికైనా పూనుకోవాలి. లేకుంటే ఎల్‌నినో లాంటి పరిస్థితులను మరిన్ని ఎదుర్కోవడానికి మానవాళి సిద్ధంగా ఉండాల్సిందే.

# సోమశిల, కండలేరుకు కొత్త రూపు

4 జిల్లాలకు వరప్రదాయినులు సోమశిల, కండలేరు జలాశయాలు. లక్షలాది మంది ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు అందించే జల భాండాగారాలు ఇవి. ఎంతటి కరవులోనూ నీరు ఉండడం సోమశిల ప్రత్యేకత కాగా, దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మితమైన జలాశయం కండలేరు. అయితే ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఈ జలాశయాల భద్రత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది. అప్రోచ్ వాల్, స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతినడం, కాలువలకు పగుళ్లు ఏర్పడడం వంటి పలు సమస్యలు తిష్ఠ వేయగా వీటిని చక్కదిద్దడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల ఈ ప్రాజెక్టుల లోపాలను నిపుణుల కమిటీ పరిశీలించగా దాని నివేదిక ఆధారంగా మరమ్మతులకు ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆనకట్టలు అంటే ఆధునిక దేవాలయాలు అంటారు. లక్షలాది మంది ప్రజలు, రైతుల మనుగడకు ఆధారం కాబట్టే ఆ పేరు. అచ్చంగా అలాంటి దేవాలయాల వంటివే నెల్లూరు జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాలు. ఎందుకంటే 13 లక్షల ఎకరాలకు వీటి ద్వారా సాగునీరు అందుతుంది కాబట్టి అలాంటి ఈ జలాశయాల నిర్వహణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా వీటి పరిస్థితి ఇప్పుడు అస్తవ్యస్తంగా మారింది. గతంలో రెండు సార్లు వచ్చిన వరదలకు జలాశయంలో గోడలు కూలిపోయాయి. అప్రోచ్ వాల్ దెబ్బతిన్నది. స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతిన్నాయి.

**నాలుగు జిల్లాలతో పాటు చెన్నైకి కూడా కీలకం :** సోమశిల, కండలేరు జలాశయాల్లో లోపాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్యామ్‌ల వద్దకు వచ్చి పరిశీలన చేశారు. మరమ్మతులకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లోపాల పరిశీలకు ఇటీవల విజయవాడ నుంచి నిపుణుల కమిటీ కూడా వచ్చింది. జలాశయాలను పరిశీలించి కమిటీ అనేక లోపాలను గుర్తించింది. డ్యామ్ సేఫ్టీ నిపుణులు గోపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ నిపుణులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సోమశిల జలాశయం ఎస్?ఈ, స్థానిక ఇంజనీర్లు ఈ బృందంలో ఉన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలో మరమ్మతులకు నిధులు విడుదల చేయనుంది. నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాలతో పాటు, చెన్నైకి ఎంతో కీలకమైన సోమశిల, కండలేరు జలాశయాల్లో పలు ఇతర లోపాలు కూడా ఉన్నాయి. గత వరదలకు సోమశిల అప్రాన్ దెబ్బతిన్నది. డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడింది. కండలేరు, సోమశిల వరద నీటి కాలువలు దెబ్బతిన్నాయి. కండలేరుకు వరదనీరు తీసుకుపోయే ప్రధాన కాలువలకు పగుళ్లు వచ్చాయి. వరద కాలువలు పనులు నత్తనడక సాగుతున్నాయి. దెబ్బతిన్న గేట్లు పనులు వేగంగా చేయాల్సి ఉంది. సంవత్సరాల తరబడి వస్తున్న వరదలకు ప్రాజెక్టు వెనుక వైపు పూడిక పేరుకుపోగా దాన్ని తీయాల్సి ఉంది. ఈ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కదలిక తీసుకురావడంతో మరమ్మతులపై ఆశలు రేగుతున్నాయి.

“ఈ పరిణామ మదింపు ముఖ్య ఉద్దేశ్యం ప్రాజెక్టును మొదట నిర్మించినప్పుడు అమలులో ఉన్న ప్రమాణాలను పరిశీలించి, వాటిని ప్రస్తుత ప్రమాణాలతో పోల్చడం. ఈ ప్రమాణాలు ఎలా మారాయో మేము మూల్యాంకనం చేస్తాము. ఆనకట్ట వాటికి అనుగుణంగా ఉందో లేదో, లేదా ఏవైనా మార్పులు లేదా మెరుగుదలలు అవసరమా అని నిర్ధారిస్తాము”. – గోపాల్ రెడ్డి, నిపుణుల కమిటీ ఛైర్మన్

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం సహా తాగు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోమశిల, కండలేరు సామర్థ్యం పెంచేందుకు ఏం చేయాలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. పనుల కోసం నిధుల కేటాయింపు పెరిగే అవకాశం ఉంది. ఈ అంశాలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఉత్తర, దక్షిణ కాలువల పరిధిలో చివరి ఆయకట్టుకు నీరు అందించడం, హైలెవెల్ కాలువ పరిధిలో 90 వేల ఎకరాలకు సాగునీరు, రెండున్నర లక్షల మందికి తాగునీరు ఇవ్వాలనే ప్రణాళిక ఉంది. ఈ పనులు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వదిలివేయడంతో ఇప్పుడు నిర్మాణ వ్యయం పెరిగింది. అంతే కాకుండా సమస్యల కారణంగా పెన్నా నదిలోకి ఎక్కువగా వచ్చిన వరద నీటిని సముద్రంలోకి వృథాగా వదిలివేయాల్సి వస్తోంది.

### 60 నుంచి70 టీఎంసీల నీళ్లు

రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా ఉమ్మడి నెల్లూరు. వ్యవసాయ ఆధారితమైన ఈ జిల్లాలో ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తుంది. అందుకు కారణం జిల్లాలో పుష్కలంగా సాగునీటి, తాగునీటి వనరులు ఉండటమే. కర్ణాటకలో పుట్టి కర్నూలు, కడప జిల్లాల మీదుగా వచ్చే పెన్నా నది నెల్లూరు ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసింది. నెల్లూరు జిల్లాలో అనంతసాగరం మండలం సోమశిల వద్ద 42 ఏళ్ల కిందట జలాశయాన్ని నిర్మించారు. 78 టీఎంసీల సామర్థ్యం కల్గిన ఈ డ్యాంలో ఎంతటి కరవులో ఐనా నీరు నిల్వ ఉంటుంది.

కండలేరు జలాశయాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మించారు. దీని సామర్థ్యం 66 టీఎంసీలు. సోమశిల జలాశయానికి అనుసంధానంగా కనిగిరి రిజర్వాయర్‌తో పాటు సర్వేపల్లి రిజర్వాయర్ నిర్మించారు. సోమశిల జలాశయం నీటితో జిల్లాలోని 200 లింక్ చెరువులను నింపుతారు. జలాశయం వద్ద విద్యుత్ తయారీ కేంద్రం కూడా ఉంది. సోమశిల, కండలేరు రిజర్వాయర్‌ల కింద రబీలో 8లక్షల ఎకరాలు. ఖరీఫ్‌లో 3లక్షల ఎకరాలు సహా చెరువుల కింద మరో రెండు లక్షల ఎకరాలు సాగు అవుతాయి. అంతటి కీలకమైన ఈ జలాశయాల భద్రత గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది.

### లక్షలాది మందికి తాగునీటిని అందిస్తున్నరిజర్వాయర్

సోమశిల, కండలేరు రిజర్వాయర్‌లను మైదాన ప్రాంతాలకే కాకుండా మెట్ట ప్రాంతాలకు కూడా వరంగా పేర్కొంటారు. ఇవి లక్షలాది మందికి తాగునీటిని అందిస్తాయి. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు రక్షిత పథకాలకు మంచి నీటిని అందిస్తుంది. చెన్నైకి కండలేరు నుంచి 15టీఎంసీలు ఇచ్చే విధంగా ఒప్పందం ఉంది. తెలుగు గంగ ప్రాజెక్టులో అంతర్భాగంగా కండలేరును నిర్మాణం చేశారు.

లక్షలాది మందికి వరప్రసాదయని లాంటి సోమశిల, కండలేరు జలాశయాలకు కొత్త రూపు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రాజెక్టుల పరిధిలోని ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రాంతాలకు కూడా నీరు అందించే దిశగా అడుగులు పడుతూ ఉండడంతో ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆ పని చేస్తే రాబోయే కొన్ని దశాబ్దాల వరకు తమకు భరోసా ఉంటుందని అంటున్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
14 సెప్టెంబర్ 2026

# 22 ఎ పేరుతో పట్టాదారు రైతుల భూములపై కాంగ్రెస్ భూదందా

**రాయికల్ సెప్టెంబర్ 13,(నవగీతం)** రాయికల్ పట్టణంలో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చి దాదాపు మూడు సంవత్సరాలు పూర్తి కావస్తుందని అమలు కాని అనాలోచిత హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేశారని అన్నారు.కెసిఆర్ నాయకత్వంలో కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు చేకూర్చాల్సిన లబ్ధి గురించి ప్రజల గొంతుకై ప్రశ్నించడం జరిగిందని అన్నారు. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి 22 ఏ నిషేధిత జాబితాలో పట్టాదారు రైతులను కూడా చేర్చారని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి దోచుకోవడం దాచుకోవడం తప్ప ఏమీ తెలియదని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేదని అన్నారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి రైతుల భూమి మీద కన్ను పడిందని దీనికి వెనుక నుండి రేవంత్ రెడ్డి ప్రోత్సహిస్తున్నాడని అన్నారు.పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి 22 ఎ కొత్త భూధందాకు తెర లేపారు అన్నారు. తెలంగాణ రాష్ట్రం మొత్తం కోటి ఎకరాల భూమిని 22 ఎ జాబితా కింద చేర్చారు.ప్రభుత్వ నికి చెందిన భూములు, పేదలకు పంచిన భూములు, దేవాదాయ శాఖ భూములు, వక్స్ భూములు వంటి వాటిని ప్రభుత్వం కాపాడాలని 22 ఎ చట్టం చెప్తుందని అన్నారు. జగిత్యాల నియోజకవర్గం లో 16 వేల 5 ఎకరాలు పట్టా భూములను నిషేధిత భూమి కింద చేర్చడం జరిగింది అని అన్నారు.రేవంత్ రెడ్డి భూదందాకు తెరలేపి ఆఫీసులో చేతులు తడిపితే నిషేధిత భూమి కింద



నుంచి తీసివేయడం జరుగుతుందని అన్నారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల రైతులతో ఎందుకు చెలగాటం ఆడుతుందని అన్నారు.నిజంగా హక్కుదారులను పరిశీలించి వెంటనే నిషేధిత భూమి కింద నుంచి వారిని తీసివేయాలని డిమాండ్ చేశారు.గ్రామ గ్రామాన రైతులతో రెవెన్యూ సదస్సు నిర్వహించి ప్రభుత్వ భూముల పట్టా భూముల అని ఎంక్వయిరీ చేయాలని అన్నారు.చాలా మంది రైతులకు 22 ఎ నిషేధిత భూమిలో తమ భూమి ఉందని తెలియదు అని అన్నారు.కొంతమంది రైతులు తుట్టికి పావు సేరు చొప్పున అమ్ముకుంటున్నారని అన్నారు.మీ రెవెన్యూ నింపుకోవడానికి తప్ప పేద ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేనిదే ఈ 22 ఎ అని అన్నారు.22 ఎ చట్టాన్ని ఒకసారి చదివి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలగాలని కోరుకున్నారు.తెలంగాణలో 24 గంటల కరెంటు కోతాలతో రైతును కూడా సరిగ్గా నిద్ర కూడా పోవడం లేదు అని అన్నారు.ఎరువులను యాప్ లో పెట్టి రైతులు పొలం కాడ ఉండాలా ఫోన్ చూస్తూ ఉండాలా అని అన్నారు.కెసిఆర్ హయాంలో ఎరువులను ఫర్టిలైజర్ షాపు మరియు సొసైటీ ఆధ్వర్యంలో ఇచ్చినప్పుడు మీకెందుకు సాధ్యమైతలేదని ప్రశ్నించారు.కాలేశ్వరం ప్రాజెక్టు సద్వినియోగం చేసుకోక పొలాలకు నీళ్లు ఇవ్వలేక రైతులను అరిగోసపెడుతున్నారని అన్నారు.ఎలినో ప్రభావం ఉంటదని శాస్త్రవేత్తలు ఆరు నెలల నుంచి కూడా హెచ్చరించిన ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు ఎందుకు తీసుకోలేదని అన్నారు.రైతులకు క్రాఫ్ హాలిడే ప్రకటించి ఎకరానికి 20వేల పరిహారం ఇస్తే రైతులకు నీళ్లు ఎరువులు కరెంటు ఇవ్వాల్సిన అవసరం ఉండేది కాదు కదా అని అన్నారు.ఒక పక్క కరువు మరోపక్క రేవంత్ రెడ్డి మూర్ఖపు ఆలోచనలు తెలంగాణకు పట్టిన శని అని అన్నారు.చంద్రబాబు డైరెక్షన్లో రేవంత్ రెడ్డి నడుస్తు మన నీళ్లన్నీ ఆంధ్రావాళ్లు తీసుకెళ్తున్నారని అన్నారు.నిజమైన పట్టా హక్కు దారులను నిషేధిత భూమిల నుండి తొలగించాలని బిఆర్ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేశారు.ఇప్పటివరకు ప్రతిపక్షం లేకుండా అసెంబ్లీ నడిపిన చరిత్ర లేదని బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు లేక బి ఆర్ ఎస్ ఎమ్మెల్యేలను సస్పెండ్ చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మరియు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్ బర్కాం మల్లేష్ కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి జగిత్యాల పాక్స్ చైర్మన్ మహిపాల్ రెడ్డి నాయకులు గోపి రాజి రెడ్డి బత్తిని నాగరాజు మహిపాల్ రెడ్డి ప్రశాంత్ రావు రామపతి రావు చాంద్ పాషా సంతోష్ రావు పడిగేలా గంగారెడ్డి సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన పంచాయతీ నిధుల చట్టం - గ్రామాల అభివృద్ధికి దోహదం.

**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13 ( నవగీతం)** తెలంగాణ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన గ్రామపంచాయతీ నిధుల చట్టం గ్రామాల అభివృద్ధికి ఎంతో దోహదపడుతుందని ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, ఇల్లంతకుంట సర్పంచ్ యం.రాజు అన్నారు. గ్రామపంచాయతీల ఆర్థిక వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తీసుకొచ్చిన ఈ నూతన విధానం స్థానిక సంస్థలకు మరింత స్వయం ప్రతిపత్తిని కల్పిస్తుందని ఆయన పేర్కొన్నారు. గ్రామపంచాయతీలకు అందుబాటులో ఉన్న నిధులను గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా,అభివృద్ధి కార్యక్రమాలకు సమర్థవంతంగా వినియోగించుకునే అవకాశం కలుగుతుందని తెలిపారు.ముఖ్యంగా గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, డ్రైనేజీల నిర్వహణతో పాటు ఇతర మౌలిక వసతుల కల్పనకు ఈ నూతన చట్టం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.నిధుల వినియోగంలో పారదర్శకత పెరగడంతో పాటు అత్యవసర అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందని, గ్రామపంచాయతీలను ఆర్థికంగా బలోపేతం చేయడం ద్వారా గ్రామీణాభివృద్ధికి కొత్త ఊపు వస్తుందని అభిప్రాయపడ్డారు. గ్రామాల అభివృద్ధే రాష్ట్ర అభివృద్ధికి పునాది అని, గ్రామపంచాయతీలకు ప్రభుత్వం మరింత ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఈ సందర్భంగా గ్రామపంచాయతీ లకు మరింత ఆర్థిక స్వేచ్ఛ, స్వయం ప్రతిపత్తి కల్పించే దిశగా తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పంచాయతీరాజ్ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్, మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కి ఇల్లంతకుంట మండల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.



# సోమశిల, కండలేరుకు కొత్త రూపు

4 జిల్లాలకు వరప్రదాయినులు సోమశిల, కండలేరు జలాశయాలు. లక్షలాది మంది ప్రజలు, రైతులకు తాగు, సాగు నీరు అందించే జల భాండాగారాలు ఇవి. ఎంతటి కరవులోనూ నీరు ఉండడం సోమశిల ప్రత్యేకత కాగా, దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మితమైన జలాశయం కండలేరు. అయితే ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఈ జలాశయాల భద్రత వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది. అప్రోచ్ వాల్, స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతినడం, కాలువలకు పగుళ్లు ఏర్పడడం వంటి పలు సమస్యలు తిష్ఠ వేయగా వీటిని చక్కదిద్దడంపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ఇటీవల ఈ ప్రాజెక్టుల లోపాలను నిపుణుల కమిటీ పరిశీలించగా దాని నివేదిక ఆధారంగా మరమ్మతులకు ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేయనుంది. ఆనకట్టలు అంటే ఆధునిక దేవాలయాలు అంటారు. లక్షలాది మంది ప్రజలు, రైతుల మనుగడకు ఆధారం కాబట్టే ఆ పేరు. అచ్చంగా అలాంటి దేవాలయాల వంటివే నెల్లూరు జిల్లాలోని సోమశిల, కండలేరు జలాశయాలు. ఎందుకంటే 13 లక్షల ఎకరాలకు వీటి ద్వారా సాగునీరు అందుతుంది కాబట్టి అలాంటి ఈ జలాశయాల నిర్వహణను గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం చేసింది. ఫలితంగా వీటి పరిస్థితి ఇప్పుడు అస్తవ్యస్తంగా మారింది. గతంలో రెండు సార్లు వచ్చిన వరదలకు జలాశయంలో గోడలు కూలిపోయాయి. అప్రోచ్ వాల్ దెబ్బతిన్నది. స్లూయిస్‌లు, గేట్లు దెబ్బతిన్నాయి.

నాలుగు జిల్లాలతో పాటు చెన్నైకి కూడా కీలకం : సోమశిల, కండలేరు జలాశయాల్లో లోపాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు డ్యామ్‌ల వద్దకు వచ్చి పరిశీలన చేశారు. మరమ్మతులకు 100 కోట్ల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. లోపాల పరిశీలకు ఇటీవల విజయవాడ నుంచి నిపుణుల కమిటీ కూడా వచ్చింది. జలాశయాలను పరిశీలించి కమిటీ అనేక లోపాలను గుర్తించింది. డ్యామ్ సేఫ్టీ నిపుణులు గోపాల్ రెడ్డి, ఇంజనీరింగ్ నిపుణులు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, సోమశిల జలాశయం ఎస్?ఈ, స్థానిక ఇంజనీర్లు ఈ బృందంలో ఉన్నారు. కమిటీ నివేదిక ఆధారంగా ప్రభుత్వం త్వరలో మరమ్మతులకు నిధులు విడుదల చేయనుంది.

నెల్లూరు, చిత్తూరు, తిరుపతి, ప్రకాశం జిల్లాలతో పాటు, చెన్నైకి ఎంతో కీలకమైన సోమశిల, కండలేరు జలాశయాల్లో పలు ఇతర లోపాలు కూడా ఉన్నాయి. గత వరదలకు సోమశిల ఆప్రాన్ దెబ్బతిన్నది. డ్యామ్ భద్రతకు ముప్పు ఏర్పడింది. కండలేరు, సోమశిల వరద నీటి కాలువలు దెబ్బతిన్నాయి. కండలేరుకు వరదనీరు తీసుకుపోయే ప్రధాన కాలువలకు పగుళ్లు వచ్చాయి. వరద కాలువల పనులు నత్తనడక సాగుతున్నాయి. దెబ్బతిన్న గేట్లు పనులు వేగంగా చేయాల్సి ఉంది. సంవత్సరాల తరబడి వస్తున్న వరదలకు ప్రాజెక్టు వెనుక వైపు పూడిక పేరుకుపోగా దాన్ని తీయాల్సి ఉంది. ఈ సమస్యల పరిష్కారంపై రాష్ట్ర ప్రభుత్వం కదలిక తీసుకురావడంతో మరమ్మతులపై ఆశలు రేగుతున్నాయి.

"ఈ పరిణామ మదింపు ముఖ్య ఉద్దేశ్యం ప్రాజెక్టును మొదట నిర్మించినప్పుడు అమలులో ఉన్న ప్రమాణాలను పరిశీలించి, వాటిని ప్రస్తుత ప్రమాణాలతో పోల్చడం. ఈ ప్రమాణాలు ఎలా మారాయో మేము మూల్యాంకనం చేస్తాము. ఆనకట్ట వాటికి అనుగుణంగా ఉందో లేదో, లేదా ఏవైనా మార్పులు లేదా మెరుగుదలలు అవసరమా అని నిర్ధారిస్తాము". - గోపాల్ రెడ్డి, నిపుణుల కమిటీ ఛైర్మన్

భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకోవడం సహా తాగు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని సోమశిల, కండలేరు సామర్థ్యం పెంచేందుకు ఏం చేయాలో నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. పనుల కోసం నిధుల కేటాయింపు పెరిగే అవకాశం ఉంది. ఈ అంశాలపై త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. ఉత్తర, దక్షిణ కాలువల పరిధిలో చివరి ఆయకట్టుకు నీరు అందించడం, హైలెవెల్ కాలువ పరిధిలో 90 వేల ఎకరాలకు సాగునీరు, రెండున్నర లక్షల మందికి తాగునీరు ఇవ్వాలనే ప్రణాళిక ఉంది. ఈ పనులు గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం వదిలివేయడంతో ఇప్పుడు నిర్మాణ వ్యయం పెరిగింది. అంతే కాకుండా సమస్యల కారణంగా పెన్నా నదిలోకి ఎక్కువగా వచ్చిన వరద నీటిని సముద్రంలోకి వృథాగా వదిలివేయాల్సి వస్తోంది.

**60 నుంచి70 టీఎంసీల నీళ్లు**

రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న జిల్లా ఉమ్మడి నెల్లూరు. వ్యవసాయ ఆధారితమైన ఈ జిల్లాలో ఎటు చూసినా పచ్చదనం కనిపిస్తుంది. అందుకు కారణం జిల్లాలో పుష్కలంగా సాగునీటి, తాగునీటి వనరులు ఉండటమే. కర్ణాటకలో పుట్టి కర్నూలు, కడప జిల్లాల మీదుగా వచ్చే పెన్నా నది నెల్లూరు ఉమ్మడి జిల్లాను సస్యశ్యామలం చేసింది. నెల్లూరు జిల్లాలో అనంతసాగరం మండలం సోమశిల వద్ద 42 ఏళ్ల కిందట జలాశయాన్ని నిర్మించారు. 78 టీఎంసీల సామర్థ్యం కల్గిన ఈ డ్యాంలో ఎంతటి కరవులో ఐనా నీరు నిల్వ ఉంటుంది.

కండలేరు జలాశయాన్ని దక్షిణ భారతదేశంలోనే అత్యంత పొడవైన మట్టికట్టతో నిర్మించారు. దీని సామర్థ్యం 66 టీఎంసీలు. సోమశిల జలాశయానికి అనుసంధానంగా కనిగిరి రిజర్వాయర్‌తో పాటు సర్వేపల్లి రిజర్వాయర్ నిర్మించారు. సోమశిల జలాశయం నీటితో జిల్లాలోని 200 లింక్ చెరువులను నింపుతారు. జలాశయం వద్ద విద్యుత్ తయారీ కేంద్రం కూడా ఉంది. సోమశిల, కండలేరు రిజర్వాయర్‌ల కింద రబీలో 8లక్షల ఎకరాలు. ఖరీఫ్‌లో 3లక్షల ఎకరాలు సహా చెరువుల కింద మరో రెండు లక్షల ఎకరాలు సాగు అవుతాయి. అంతటి కీలకమైన ఈ జలాశయాల భద్రత గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్రశ్నార్థకంగా మారింది.

**లక్షలాది మందికి తాగునీటిని అందిస్తున్నరిజర్వాయర్**

సోమశిల, కండలేరు రిజర్వాయర్‌లను మైదాన ప్రాంతాలకే కాకుండా మెట్ట ప్రాంతాలకు కూడా వరంగా పేర్కొంటారు. ఇవి లక్షలాది మందికి తాగునీటిని అందిస్తాయి. ఉమ్మడి నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లోని పలు రక్షిత పథకాలకు మంచి నీటిని అందిస్తుంది. చెన్నైకి కండలేరు నుంచి 15టీఎంసీలు ఇచ్చే విధంగా ఒప్పందం ఉంది. తెలుగు గంగ ప్రాజెక్టులో అంతర్భాగంగా కండలేరును నిర్మాణం చేశారు.

లక్షలాది మందికి వరప్రసాదయిని లాంటి సోమశిల, కండలేరు జలాశయాలకు కొత్త రూపు ఇవ్వాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించడంతో ప్రాజెక్టుల పరిధిలోని ప్రజలు, రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కొత్త ప్రాంతాలకు కూడా నీరు అందించే దిశగా అడుగులు పడుతూ ఉండడంతో ఆ పనులు త్వరగా పూర్తి చేయాలని కోరుతున్నారు. ప్రభుత్వం ఆ పని చేస్తే రాబోయే కొన్ని దశాబ్దాల వరకు తమకు భరోసా ఉంటుందని అంటున్నారు.

# ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్, ఆయాల జీతాలు చెల్లించాలి

న్యాయమైన డిమాండ్ లు పరిష్కరించాలి




**కరీంనగర్ ,సెప్టెంబర్13,(నవగీతం)** గత మూడు నెలలుగా పెండింగ్ లో ఉన్న ప్రీ ప్రైమరీ స్కూల్ ఇన్స్ట్రక్టర్ లు, ఆయాల జీతాలు వెంటనే చెల్లించాలని తెలంగాణ ప్రీ ప్రైమరీ ఇన్స్ట్రక్టర్, ఆయాల యూనియన్ రాష్ట్ర న్యాయ సలహాదారు జక్కనపల్లి గణేష్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ ఎం.లక్ష్మణ్ లు డిమాండ్ చేసారు. పట్టణంలోని స్నేహ ఒకేషనల్ జూనియర్ కాలేజ్ లో జరిగిన యూనియన్ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ఇన్స్ట్రక్టర్, ఆయాలలకు పని సమయాన్ని తగ్గించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు. వర్కర్ లకు ఎంప్లాయ్ స్టేట్ ఇన్సూరెన్స్, ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రస్తుత వేతనాలు తక్కువగా ఉన్నాయని, కనీస వేతన చట్టం ప్రకారం జీతాలను సవరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అడ్హాక్ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కన్వీనర్ గా సుమయా సధాఫ్, కో కన్వీనర్ లుగా గుండ మమత, ఇటికాల ధనూజ, జవ్వాజి శ్రావ్య, బర్రె మౌనిక, దొంత అనిత, మేడి మౌనిక, అడప భాగ్యలక్ష్మి, జాయింట్ కన్వీనర్ లుగా ఈదురు పద్మ, అక్కల మౌనిక, ఐతం మమత, పారిపల్లి శ్రీలత లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ పాఠశాలల వర్కర్ లు కే.శ్యామల, పీ.కవిత, బీ.రవళి, మౌనిక, మమత, శిరీష, అనిత, సౌజన్య, రజిత, లత, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఆదివాసిల ఆత్మ ఘోష మహాధర్నాను జయప్రదం చేయండి.

జీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. పూనెం సాయి దొర.



**నూగూరు వెంకటాపురం, సెప్టెంబర్ 13,(నవగీతం)** ములుగు జిల్లా నూగూరు వెంకటాపురం మండల ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ ఆవరణంలో ఆదివారం గోండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిఎస్పి ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిఎస్పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పూనెం సాయి మాట్లాడుతూ ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలని ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని 18 న హైదరాబాదు ఇందిరా పార్కులోజరిగే ఆదివాసిల ఆత్మఘోష మహాధర్నను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.5వ షెడ్యూల్ భూభాగంలో 1/70 చట్టాన్ని అమలుకై అసెంబ్లీలో తీర్మానం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ప్రక్క రాష్ట్రాలలో లంబాడీలు ఓసి బీసీలుగా చలామణి అవుతుంటే తెలంగాణ రాష్ట్రంలో మాత్రం ఎస్టీలుగా ఎలా చలామణి అవుతారని ఆయన ప్రశ్నించారు. 1970 సంవత్సరంలో ఓటు బ్యాంకు కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం లంబాడీలను ఎస్టీ జాబితాలో చేర్చారని తెలంగాణ రాష్ట్రంలో లంబాడీల ఎస్టి కుల ధ్రువీకరణ పత్రాలను తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లంబాడీలను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని ఒక ప్రత్యేక కమిషన్ ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఏజెన్సీ ప్రాంతంలో 1/70 చట్టాన్ని అమలు చేసి ఆదివాసీల భూములకు రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో తాటి రాజేష్ భీమయ్య లక్ష్మయ్య రమేష్ సుక్కయ్య తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రుల ఉత్సవాలు భక్తితో, భద్రత తో జరుపుకుందాం.




**నూగూరు వెంకటాపురం .సెప్టెంబర్13.(నవగీతం)** వినాయక నవరాత్రుల ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, ఎలాంటి అసాంఘిక సంఘటనలకు పాల్పడకుండా నిర్వహించాలని వెంకటాపురం సీఐ ముత్యం రమేష్ కోరారు. ఆదివారం స్థానిక పోలీస్ స్టేషన్ లో మండలంలోని ఉత్సవాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు నిర్వహించారు.గణేష్ మండపాల ఏర్పాటుకు సంబంధిత అధికారుల తప్పనిసరిగా అనుమతులు పొందాలని, ప్రతి ఒక్క నిర్వాహకుడు ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు ,వాహన రాకపోకలకు ఇబ్బంది కలగకుండా మండపాలను ఏర్పాటు చేయాలని, విద్యుత్ వైరింగ్, కనెక్షన్ల విషయంలోని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మండపాల వద్ద భద్రతా చర్యలు తీసుకుంటూ నిర్వాహకులు జాగ్రత్తగా ఉండాలని సూచించారు గణేష్ ఉత్సవాల సందర్భంగా డీజేలకు ఇటువంటి అనుమతి లేదని స్పష్టంగా తెలియజేశారు.నిబంధనలు ఉల్లంఘించి డీజేలు నిర్వహించడం, అధిక శబ్దంతో ప్రజలకు ఇబ్బందులు కలిగించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ శాఖ హెచ్చరించారు.యువత, నిర్వాహకులు, భక్తులు విధి విధానాలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. భక్తితో వినాయకుడిని ఆరాధిస్తూ, బాధ్యతతో ఉత్సవాలను నిర్వహించి శాంతిభద్రతలకు అంతరాయం కలగకుండా వేడుకలను విజయవంతం చేయాలని కోరారు ఈ సమావేశంలోఎస్సై కె. తిరుపతిరావు, నవరాత్రుల ఉత్సవాల నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలను పూజించాలి: జనసేన నాయకులు



**మెట్ పల్లి, సెప్టెంబర్ 13 (నవగీతం):** పర్యావరణ పరిరక్షణలో భాగంగా వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని మెట్ పల్లి జనసేన పార్టీ ఆధ్వర్యంలో మట్టి వినాయక విగ్రహాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు ఎలాగందుల అజయ్ మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీఓపీ) విగ్రహాలకు బదులుగా మట్టి వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. మట్టి విగ్రహాల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణ సమతుల్యతను కాపాడుకోవచ్చని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకులు అబ్బూరి ఆనంద్, మేడారపు మారుతి, కడారి శ్రీకాంత్, కిషోర్, రాంప్రసాద్, లింగమూర్తి, చందు, శ్రీధర్ తదితర జనసైనికులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వినియోగానికి స్వస్తి.. పర్యావరణ పరిరక్షణే లక్ష్యం

**16వ వార్డులో ఉచిత స్టీల్ బ్యాంక్ సేవలు ప్రారంభం**



**మెట్‌పల్లి, సెప్టెంబర్ 13 (నవగీతం):** వినాయక చవితి సందర్భంగా 16వ వార్డు ప్రజల కోసం ఉచిత స్టీల్ బ్యాంక్ సేవా పథకాన్ని ఆదివారం కౌన్సిలర్ అరిసె వనజ మురళి వాడకట్టు ప్రజల మధ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ.. ఇంట్లో జరిగే వివిధ శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల్లో ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసుల వినియోగాన్ని పూర్తిగా నివారించాలనే ఉద్దేశంతో స్టీల్ బ్యాంక్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. స్టీల్ బ్యాంక్‌లో స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఇంట్లో కార్యక్రమం నిర్వహించుకునే వారు ఒక రోజు ముందుగా తమ పేరును నమోదు చేసుకుంటే వారికి అవసరమైన స్టీల్ ప్లేట్లు, గ్లాసులను పూర్తిగా ఉచితంగా అందజేస్తామని తెలిపారు. ప్రజలు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు. ప్లాస్టిక్ వినియోగం తగ్గించడం ద్వారా పర్యావరణంతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు బొడ్ల రమేష్, అరిగెల అనుష రాకేష్, గోపి, కిరణ్, వెంకటేష్, తిరుపతి, జలంధర్ తదితర వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# డాక్టర్ రఘు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



**మెట్ పల్లి, సెప్టెంబర్ 13 (నవగీతం):** కోరుట్ల తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఇంచార్జి, నాయకులు డాక్టర్ రఘు తల్లి అనారోగ్యంతో మృతి చెందడంతో జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య ఆదివారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులకు వారు ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతురాలి ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. వారి వెంట జగిత్యాల పట్టణ నాయకులు సమీండ్ల శ్రీనివాస్, చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, రెండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

# అసెంబ్లీ గంట మోగితే.. రూ. కోట్లలోనే ఖర్చు!



**హైదరాబాద్:** తెలంగాణ అసెంబ్లీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల్లో స్పీకర్ గంట మోగించగానే చర్చ మొదలవుతోంది. కానీ ఆ గంట మోగడం వెనుక ప్రతి గంటకు రూ. 15 నుంచి 20 లక్షల వరకు ఖర్చవుతుందని ఢిల్లీకి చెందిన స్వతంత్ర ఎన్జీవో సంస్థ పీఆర్ఎస్ లెజిస్లేటివ్ రీసెర్చ్ సేకరించిన గణాంకాలు చెబుతున్నాయి. ఎందుకంటే శాసనసభ నడవాలంటే తెరవెనుక పెద్ద సైన్యమే పనిచేస్తుంది. 250 మంది అసెంబ్లీ సచివాలయ సిబ్బంది, మార్షల్స్, 300 మంది పోలీసులు, శాసనసభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానాలు సిద్ధం చేయడానికి వివిధ శాఖలకు చెందిన సుమారు 400 మంది సెక్షన్ ఆఫీసర్లు, ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు అసెంబ్లీకి వస్తారు. వారందరికీ ఓవర్ టైం అలవెన్స్, భోజనం, రవాణా ఖర్చు ప్రభుత్వానిదే. దీనికితోడు అసెంబ్లీ హాల్‌లో ఏసీలు, లైటింగ్, లైవ్ టెలికాస్ట్, వాటి నిర్వహణ సిబ్బంది, క్యాంటీన్, కాగితాల ముద్రణ ఖర్చులు

# ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం



**రాయికల్, సెప్టెంబర్ 13,(నవగీతం)** భక్తుల ఆధ్యాత్మిక సేవలకు మరింత ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో రాయికల్ పట్టణ హనుమాన్ ఆలయ చైర్మన్ దాసరి గంగాధర్ తన సొంత నిధులతో ఆలయానికి భజన సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధితో పాటు భక్తులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. భజన కార్యక్రమాల ద్వారా భక్తుల్లో ఆధ్యాత్మిక భావన, భక్తి, ఐక్యత మరింత పెంపొందుతుందని తెలిపారు. సొంత నిధులతో భజన సామాగ్రి అందించిన ఆలయ చైర్మన్‌ను ఆలయ అర్చకులు,పాలకవర్గ సభ్యులు, భక్తులు అభినందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు భరత్ శర్మ,శ్రీ వీరాంజనేయ భజన మండలి అధ్యక్షుడు చెంగలి గంగాధర్, ఆర్గనైజర్ అందె శంకర్,శ్రీరాముల లక్ష్మీనారాయణ,జోగ గంగారాజం,సదుల అశోక్,కల్లెడ ధర్మపురి,సామల్ల సతీష్,తన్నీరు వంశీ, వడ్లకొండ గంగాధర్, ఎలిగేటి రమేష్,సుతారి కిషన్, రాజేందర్,కాకర లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ వి ఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో మట్టి వినాయకుల పంపిణీ.



**ఇల్లంతకుంట, సెప్టెంబర్ 13 (నవగీతం)** ఇల్లంతకుంట మండల కేంద్రంలోని ఎస్ వి ఎస్ భారత్ గ్యాస్ ఆధ్వర్యంలో నాలుమచు శ్రీనివాస్ పర్యావరణ పరిరక్షణ సందేశంతో మట్టి వినాయకుల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు యం రాజు ముఖ్య అతిథిగా పాల్గొని మట్టి వినాయకులను పంపిణీ చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ వినాయక విగ్రహాలకు బదులుగా పర్యావరణ హితమైన మట్టి వినాయకులను ఉపయోగించాలని ప్రజలకు సూచించారు.
ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మూగు నాగరాజ్ శర్మ ,పిఎసిఎస్ డైరెక్టర్ ఒగ్గు రమేష్ , నాయకులు అవారూ బాలయ్య, కొట్టే వెంకన్న , పురోహితులు ఎస్ పి సంతోష్ , గ్రామ ప్రజలు, స్కూల్ విద్యార్థులు, ఎస్ వి ఎస్ భారత్ గ్యాస్ వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కరీంనగర్ ఎన్ఆర్ఐ యువత

**సింగపూర్‌లో శ్రీనివాసుల సేవా సంస్థ సభ్యులు రక్తదానం**







**?కొడిమ్యాల సెప్టెంబర్ 13.(నవగీతం)** ఉపాధి కోసం విదేశాల్లో ఉంటున్నా తమ ఉదారతతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన ఎన్ఆర్ఐ యువకులు సేవానిరతిని చాటుకున్నారు. 'తెలంగాణ శ్రీనివాసుల సేవా సంస్థ' ఆధ్వర్యంలో సింగపూర్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన లభించింది. సంస్థ ప్రతి నెల రెండవ శనివారం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు చెందిన సుమారు 25 మంది ఎన్ఆర్ఐ యువకులు స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి నేతృత్వంలో సాగుతున్న ఈ కార్యక్రమంలో ఇప్పటివరకు 2,850 మందికి పైగా రక్తదానం చేయడం అభినందనీయమని ఎన్ఆర్ఐ ప్రతినిధి బైరి రవి తెలిపారు. వారి సేవా స్ఫూర్తితోనే సింగపూర్‌లోని తమ మిత్రులంతా కలిసి ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యామని పేర్కొన్నారు. ఆరోగ్యంగా ఉన్న ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా రక్తదానం చేసి, ఆపదలో ఉన్న వారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. యువత ఇటువంటి సామాజిక సేవా కార్యక్రమాల్లో మరింత చురుగ్గా పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు.?ఈ కార్యక్రమంలో బైరి రవి, పి. శేఖర్, కె. రమ్జాన్, కె. శ్యామ్, కె. ప్రశాంత్, ఎన్. శ్రీనివాస్, అనిల్, వెంకటేష్, ప్రవీణ్, యు. స్వామి, గంగాధర్, నరసన్న, నవీన్, రాంసుందర్, రాజ్ కుమార్, లక్ష్మణ్, రాజు తదితరులు పాల్గొన్నారు. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేసిన ఎన్ఆర్ఐ యువతను సంస్థ ప్రతినిధులు ప్రత్యేకంగా అభినందించారు.

# చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు రిజర్వేషన్లు కల్పించాలి

**యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్.**



**రాయికల్, సెప్టెంబర్ 13,(నవగీతం)** చట్ట సభల్లో యాదవులకు, బిసిలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పించాలని యాదవ హక్కుల పోరాట సమితి జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్ డిమాండ్ చేసారు. ఆదివారం రాయికల్ మండల కేంద్రంలో పట్టణ యాదవ సంఘ వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాజ్యాంగ సవరణ ద్వారా యస్.సి, యస్టీలకు చట్ట సభల్లో రిజర్వేషన్ లు కల్పించినట్లుగానే యాదవులకు, బిసిలకు రిజర్వేషన్ లు కల్పించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేసారు. రాజ్యాధికారం ద్వారానే బిసిల, యాదవుల సమస్యలు పరిష్కారమవుతాయని అన్నారు. దేశరక్షణ జాతీయ భావన కలిగి ఉండాలని, ఇవి బాగున్నప్పుడే మిగతావన్ని కాపాడుతాయని అన్నారు. దేశం ధర్మం బాగాలేనప్పుడు ఏ కులం ఎవరికి కాపాడలేవని అన్నారు. అలాగే యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్ మాట్లాడుతూ బిసి ఉద్యోగులకు, యాదవ ఉద్యోగులకు కూడా పదోన్నతులలో రిజర్వేషన్ లు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమం లో కాశవేని రాజేష్ యాదవ్,గన్నవేణి మహేష్ యాదవ్, కాశవేని హర్షిత్ యాదవ్, జక్కుల రాజేష్ యాదవ్, ఎల్లంల తిరుపతి యాదవ్,ఆసరి బన్ని యాదవ్, దానవేణి మహిపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతిని పూజిద్దాం పర్యావరణాన్ని కాపాడుదాం



**రాయికల్, సెప్టెంబర్ 13,(నవగీతం)** గ్రామాల్లో భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి ఉత్సవాలు పర్యావరణ పరిరక్షణ హితం కావాలని ఆకాంక్షిస్తూ రామాజీపేట గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త ఐలేని కృష్ణారెడ్డి మట్టి గణపతులను గ్రామంలో వితరణ చేశారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రస్తుత కాలంలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఎక్కువగా ఉపయోగించడం వల్ల చెరువులు,కుంటలు కలుషితమవుతున్నాయని దీనితో పరిసరాలు, పంట పొలాలు కలుషితమై ప్రజలకు అనారోగ్యాలను గురి చేస్తున్నాయని, దీనిని అరికట్టి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతోపాటు పర్యావరణ పరిరక్షణ చేపట్టాలని ఉద్దేశ్యంతో తాను ఈ కార్యక్రమం చేపట్టినట్లు కృష్ణారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ ఉప సర్పంచ్ ఇద్దం సుధీర్ రెడ్డి,మాజీ సర్పంచ్ వాసరి రవి,ఆలయ కమిటీ చైర్మన్ కోల రాజు,వార్డు సభ్యులు విష్ణు, తిరుపతి రెడ్డి,నాయకులు బీమారెడ్డి, ఐలేని రాజు, ఏనుగంటి రాజు, సుకిత్,మల్లారెడ్డి, రాజేందర్,మహేందర్,బాలల సంక్షేమ సంఘం సభ్యులు మేదాంశ్ రెడ్డి,హిమాన్స్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మోరపల్లిలో ఘనంగా మారెమ్మ తల్లి తీర్థాలు.





**జగిత్యాల,సెప్టెంబర్13,(నవగీతం)** జగిత్యాల రూరల్ మండలం మోరపల్లి గ్రామంలో మారెమ్మ తల్లి తీర్థోత్సవాలు ఆదివారం అత్యంత వైభవంగా నిర్వహించారు. గ్రామం సుభిక్షంగా ఉండాలని, పాడిపంటలు చల్లగా వర్ధిల్లాలని మరియు సమృద్ధిగా వర్షాలు కురవాలని ఆకాంక్షిస్తూ గ్రామస్తులంతా కలిసికట్టుగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా డప్పు చప్పుళ్లతో గ్రామ మహిళలు, భక్తులు ఊరేగింపుగా ఊరి పొలిమేరలో ఉన్న మారెమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి బోనాలు, నైవేద్యాలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామాన్ని ఎలాంటి ఆపదలు రాకుండా కాపాడాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ వేడుకల్లో గ్రామ సర్పంచ్ కట్ట రాజేందర్, ఉప సర్పంచ్ ఆగునూరి గంగారాజం, మాజీ సర్పంచ్ బోల్లే గంగారాం, మాజీ ఉపసర్పంచ్ రాజేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ భూమారెడ్డితో పాటు గ్రామ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నవగీతం
తెలుగు దినపత్రిక
సోమవారం
14 సెప్టెంబర్ 2026

బిజినెస్

## 'ఏఐ'ని తగ్గిద్దాం.. టెక్ దిగ్గజాల సంచలన నిర్ణయం



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో పరస్పరం పోటీ పడే దిగ్గజ సంస్థల అధినేతలు ఒక కీలక అంశంపై అనూహ్యంగా ఒకే అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. అత్యాధునిక ఘా× మోడళ్ల సామర్థ్యాలను పెంచే వేగాన్ని కొంతకాలం తగ్గించి, భద్రతా చర్యలకు మరింత సమయం ఇవ్వాల్సిన అవసరం ఉందని ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై, ఓపెన్ఏఐ సీఈవో సామ్ ఆల్ట్మాన్, ఎక్స్ఏఐ అధినేత ఎలోన్ మస్క్ అభిప్రాయపడ్డారు. మితిమీరిన ఏఐ పురోగతిపై ఆందోళనలను వ్యక్తం చేస్తూ ఆంత్రోపిక్ సీఈవో డారియో అమోడై తాజాగా సుదీర్ఘ పదాల వ్యాసాన్ని ప్రచురించారు. ఇందులో ఏఐ అభివృద్ధిని పూర్తిగా నిలిపివేయాలని కాకుండా, అత్యాధునిక మోడళ్ల సామర్థ్యాలు పెరుగుతున్న వేగాన్ని కొంత తగ్గించాలని ఆయన సూచించారు. అలా చేస్తే ఏఐ భద్రత, నియంత్రణ, ప్రమాదాల అంచనా వంటి అంశాలు సాంకేతిక పురోగతికి అనుగుణంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని వివరించారు. "ఏఐ మోడళ్ల సామర్థ్యాలను మెరుగుపరిచే వేగాన్ని మనం తగ్గించాలి. పురోగతి అయినా వేగంగానే ఉంటుంది. అయితే మనకు లభించే అదనపు సమయాన్ని తెలివిగా ఉపయోగించుకోవాలి" అనేది అమోడై ప్రధాన వాదన. ఘా×ని పూర్తిగా ఆపడం వల్ల దాని ప్రయోజనాలను కోల్పోయే ప్రమాదం ఉందని, అదే సమయంలో ఎలాంటి నియంత్రణలు లేకుండా వేగంగా ముందుకు వెళ్లడం కూడా ప్రమాదకరమని ఆయన పేర్కొన్నారు. ఏఐ వ్యవస్థలు తమకంటే మెరుగైన తదుపరి తరం వ్యవస్థల అభివృద్ధికి మరింతగా సహకరించే స్థాయికి చేరుకుంటున్నాయని అమోడై ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ సామర్థ్యాల అభివృద్ధి ఇదే వేగంతో కొనసాగితే, వచ్చే 6 నుంచి 12 నెలల్లో తప్పుదోవ పట్టిన ఏఐ ఏజెంట్ల సమూహం ఇంటర్నెట్‌ను తమ చేతుల్లోకి తీసుకోవచ్చని ఆయన హెచ్చరించారు. అలాంటి పరిస్థితి ఏర్పడితే వందల బిలియన్ డాలర్ల మేర ఆర్థిక నష్టం సంభవించే అవకాశం ఉందని అంచనా వేశారు.

ఈ ఆందోళనలకు ఇటీవల జరిగిన ఒక ఘటన మరింత బలం చేకూర్చింది. జూలైలో ఓపెన్ఏఐ సంస్థ నిర్వహించిన అంతర్గత సైబర్‌సెక్యూరిటీ పరీక్షల సమయంలో కొన్ని ఏఐ మోడళ్లు తమను ఇంటర్నెట్ నుంచి వేరు చేయడానికి ఏర్పాటు చేసిన నియంత్రణలను దాటాయి. అనంతరం ఓపెన్ఏఐ అంతర్గత పరిశోధనా మౌలిక వసతులతో పాటు 'హగ్గింగ్ ఫేజ్' వ్యవస్థల్లోకి చొరబడ్డాయి.

### స్వతంత్ర నిపుణులకు యాక్సెస్

ఈ నేపథ్యంలో ఏఐ సంస్థల్లో భద్రతా పరీక్షలను మరింత స్వతంత్రంగా నిర్వహించాలనేది అమోడై ప్రతిపాదనల్లో ఒకటి. ఆంత్రోపిక్ తమ వ్యవస్థలకు ఉద్యోగుల తరహా యాక్సెస్ కల్పిస్తూ థర్డ్‌పార్టీ నిపుణులను అనుమతిస్తామని ప్రకటించింది. వీరు సంస్థ భద్రతా ప్రమాణాలను వాస్తవంగా పాటిస్తుందా లేదా అన్నది స్వతంత్రంగా పరిశీలించనున్నారు. ఈ ప్రతిపాదనకు సామ్ ఆల్ట్మాన్ వెంటనే మద్దతు తెలిపారు. ఓపెన్ఏఐ కూడా అదే విధానాన్ని అనుసరిస్తుందని వెల్లడించారు. ఈ అంశంపై మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని చెప్పారు. ఇక ఎలాన్ మస్క్ కూడా దీనికి మద్దతు పలుకుతూ అమోడై చేసిన పోస్టును ఉటంకిస్తూ "డారియో చెప్పింది నిజమే" అని ఆయన 'ఎక్స్'లో పేర్కొన్నారు.

## స్టాక్ మార్కెట్ క్లోజింగ్ ఆక్షన్ సెషన్..

# సెబీ కొత్త ప్రతిపాదనలు



స్టాక్ మార్కెట్‌లో ఇటీవల ప్రవేశపెట్టిన క్లోజింగ్ ఆక్షన్ సెషన్ కారణంగా ఎక్స్‌పైరీ రోజున డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరల నిర్ణయంపై తలెత్తిన ఆందోళనలకు పరిష్కారం చూపేందుకు మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ కీలక మార్పులను ప్రతిపాదించింది. ఇండెక్స్, సింగిల్ స్టాక్ డెరివేటివ్స్ కాంట్రాక్టుల ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను ఎలా నిర్ణయించాలన్న అంశంపై రెండు ప్రత్యామ్నాయాలను సూచించింది. ఈ ప్రతిపాదనలపై మార్కెట్ భాగస్వాములు అక్టోబర్ 3 వరకు తమ అభిప్రాయాలను సమర్పించవచ్చు.

### సీఏఎస్‌తో వచ్చిన మార్పులపై సమీక్ష

ఈక్విటీ క్యాష్ మార్కెట్‌లో సీఏఎస్‌ను సెబీ గత ఆగస్టు 3 నుంచి అమల్లోకి తీసుకొచ్చింది. షేర్లకు మరింత పారదర్శకంగా క్లోజింగ్ ప్రైస్ నిర్ణయించడమే దీని ప్రధాన ఉద్దేశం. అయితే ఎక్స్‌పైరీ రోజుల్లో సీఏఎస్ సమయంలో ఇండెక్స్ ఆప్షన్స్‌లో భారీగా ట్రేడింగ్ జరగడం, ఇండెక్స్ స్థాయిల్లో హెచ్చుతగ్గులు కనిపించడంతో డెరివేటివ్స్ సెటిల్‌మెంట్ ధరపై మార్కెట్ భాగస్వాములు అభ్యంతరాలు వ్యక్తం చేశారు. దీంతో ప్రస్తుత విధానాన్ని సమీక్షించనున్నట్లు సెబీ ఇటీవల ప్రకటించింది.

### రెండు సెటిల్‌మెంట్ విధానాలు

బ్లెండెడ్ వీవ్యాప్: ఈ విధానంలో సాధారణ నిరంతర ట్రేడింగ్ సెషన్ చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీలతో పాటు, 10 నిమిషాల సీఏఎస్‌లో జరిగిన ట్రేడ్లను కూడా పరిగణనలోకి తీసుకుంటారు. రెండు సెషన్లలో జరిగిన వాస్తవ ట్రేడింగ్ వాల్యూమ్ ఆధారంగా వాటికి వెయిటేజీ ఇచ్చి సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు. సీటీఎస్ వీవ్యాప్: ప్రస్తుతం అమల్లో ఉన్న విధానాన్ని కొనసాగించడం మరో ప్రత్యామ్నాయం. అంటే సాధారణ ట్రేడింగ్ సెషన్‌లో చివరి 30 నిమిషాల్లో జరిగిన లావాదేవీల వాల్యూమ్ వెయిటెడ్ యావరేజ్ ప్రైస్ ఆధారంగానే డెరివేటివ్స్ ఎక్స్‌పైరీ సెటిల్‌మెంట్ ధరను నిర్ణయిస్తారు.

### ఏడాది పాటు ప్రస్తుత విధానమే?

సీఏఎస్ కొత్త వ్యవస్థ కావడంతో మార్కెట్ పాల్గొనేవారికి దానిపై మరింత అవగాహన రావడానికి సమయం ఇవ్వాలని సెబీ భావిస్తోంది. అందువల్ల వెంటనే బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారకుండా, కనీసం ఏడాది పాటు సీటీఎస్ వీవ్యాప్‌ను కొనసాగించి, ఆ తర్వాత సీఏఎస్‌లో లిక్విడిటీ, భాగస్వామ్యం, వివిధ మార్కెట్ పరిస్థితుల్లో వేలం పనితీరును సమీక్షించి బ్లెండెడ్ వీవ్యాప్‌కు మారే అవకాశాన్ని పరిశీలించాలని ప్రతిపాదించింది.

### ఇండెక్స్ వ్యాల్యూ ప్రదర్శనకు బ్రేక్?

సీఏఎస్ సమయంలో కనిపించే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూపై కూడా సెబీ కీలక ప్రతిపాదన చేసింది. వేలంలో ఉన్న ఆర్డర్ల ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఈక్విలిబ్రియం ప్రైస్ వాస్తవంగా జరిగిన ట్రేడ్ ధర కాదని, అందువల్ల దాని ఆధారంగా రూపొందే ఇండెక్స్ విలువను కూడా వాస్తవ మార్కెట్ స్థాయిగా భావించే అవకాశం ఉందని సెబీ పేర్కొంది. ఈ నేపథ్యంలో సీఏఎస్ సమయంలో ఐఈపీ ఆధారంగా రూపొందే ఇండికేటివ్ ఇండెక్స్ వాల్యూను ప్రదర్శించకుండా ఉండే అవకాశం ఉంది. అయితే వ్యక్తిగత షేర్లకు సంబంధించిన ఐఈపీలను మాత్రం కొనసాగించాలని ప్రతిపాదించింది.

### మార్కెట్ టైమింగ్స్‌లోనూ మార్పుల ప్రతిపాదన

సెటిల్‌మెంట్ విధానంతో పాటు సీటీఎస్, సీఏఎస్, డెరివేటివ్స్ ట్రేడింగ్ మధ్య సమయ సమన్వయాన్ని కూడా సెబీ పునఃపరిశీలిస్తోంది. ఇందులో రెండు టైమింగ్ ఆప్షన్లను ప్రతిపాదించింది. ఒకదానిలో సీఏఎస్‌కు ముందు సీటీఎస్‌ను 3:30 గంటల వరకు, ఎఫ్‌డవో ట్రేడింగ్‌ను 3:45 గంటల వరకు కొనసాగించే విధానం ఉంది. మరోదానిలో సీటీఎస్‌ను 3:15 గంటలకు, ఎఫ్‌డవోను 3:30 గంటలకు ముగించే అవకాశం ఉంది. అదేవిధంగా సీఏఎస్ ముగిసిన తర్వాత డెరివేటివ్స్ ట్రేడింగ్ వ్యవధిని ఐదు నిమిషాలకు పరిమితం చేయడం, సెషన్ల మధ్య మార్పు సమయాన్ని ఒక నిమిషానికి తగ్గించడం వంటి ప్రతిపాదనలు కూడా ఉన్నాయి. సీఏఎస్‌లో రిఫరెన్స్ ధరకు—1 శాతానికి మించి ఉన్న లిమిట్ ఆర్డర్లను రద్దు చేయడంపై పరిమితులు, ధరను మెరుగుపరిచే దిశలో మాత్రమే మార్పులకు అనుమతి ఇవ్వడం వంటి చర్యలను కూడా సెబీ పరిశీలిస్తోంది.

## ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రోడ్డు.. జిందాల్ స్టీల్ గిన్నిస్ రికార్డ్

ఇంటర్నెట్ డెస్క్: జిందాల్ స్టీల్ లిమిటెడ్ కంపెనీ గిన్నిస్ వరల్డ్ రికార్డు సాధించింది. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌గఢ్ వద్ద ప్రపంచంలోనే పొడవైన స్టీల్ స్లాగ్ రహదారిని నిర్మించి ఈ రికార్డును దక్కించుకొంది. ఈ మేరకు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది. స్టీల్ తయారీ ప్రక్రియలో వెలువడే చెత్తను స్టీల్ స్లాగ్‌గా పిలుస్తారు. సెంట్రల్ రోడ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ తో జిందాల్ స్టీల్ కంపెనీ జట్టుకట్టి.. దాదాపు 2 లక్షల టన్నుల ప్రాసెస్ చేసిన స్టీల్ స్లాగ్‌తో 1.85 కిలోమీటర్ల పొడవైన రోడ్డును నిర్మించింది. సాధారణ రోడ్లతో పోలిస్తే.. స్టీల్ స్లాగ్ రహదారులు ఎక్కువ కాలం మన్నుతాయని శాస్త్రీయంగా తేలింది. 30-40 శాతం వరకు ఖర్చు తగ్గుతుంది. నిర్వహణ వ్యయాలు కూడా తక్కువే. శాస్త్ర, సాంకేతిక, పారిశ్రామిక రంగాల కలయికతో దేశ నిర్మాణానికి




అవసరమైన విలువైన వనరులను తయారు చేయొచ్చని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, జిందాల్ స్టీల్ లిమిటెడ్ ఛైర్మన్ నవీన్ జిందాల్ తెలిపారు. ఆర్థిక వ్యవస్థకు ఊతమివ్వడానికి వ్యర్థాల నుంచి సంపద సృష్టించొచ్చని అన్నారు. స్టీల్ స్లాగ్‌ను రోడ్డు నిర్మాణంలో విలువైన వనరుగా అభివర్ణించారు.

## జూనియర్ హాకీ ఆసియా కప్..

# భారత్‌కు డబుల్ ధమాకా

మోఖీ (చైనా): ఆసియా కప్ జూనియర్ హాకీ టోర్నమెంట్‌లో భారత మహిళల జట్టు, పురుషుల జట్టు స్వర్ణాలు సాధించాయి. చైనాతో జరిగిన ఫైనల్‌లో భారత మహిళా జట్టు 1-0 తేడాతో గెలుపొందింది. మ్యాచ్‌లో నమోదైన ఏకైక గోల్‌ను భారత క్రీడాకారిణి సానిక చంద్రకాంత్ మనే 17వ నిమిషంలో సాధించింది. భారత మహిళల జట్టు ఈ కప్‌ను గెలుచుకోవడం ఇది వరుసగా మూడోసారి కావడం విశేషం. 2023 ఎడిషన్‌లో దక్షిణ కొరియాను ఓడించి తొలి టైటిల్ సాధించిన భారత్.. 2024 ఎడిషన్‌లో చైనాను మట్టికరిపించి రెండోసారి విజేతగా నిలిచింది. తాజాగా ఆసియా కప్ ఛాంపియన్‌గా అవతరించిన భారత జట్టు జూనియర్ ప్రపంచ కప్‌లో స్థానాన్ని ఖరారు చేసుకుంది. హ్యాట్రిక్ కొట్టిన భారత అమ్మాయిల బృందానికి హాకీ ఇండియా నగదు ప్రోత్సాహం ప్రకటించింది. జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ఇస్తామని తెలిపింది.

అబ్బాయిలు కూడా

ఈ టోర్నమెంట్‌లో పురుషుల విభాగంలో డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన భారత్ టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఆదివారం జరిగిన ఫైనల్‌లో భారత్ 4-1 తేడాతో కొరియాను ఓడించింది. భారత్ తరపున అజిత్ యాదవ్ (9వ నిమిషం),



అన్మోల్ (13వ), ప్రభ్‌దీప్‌సింగ్ (21వ), అషు మౌర్య (50వ) గోల్స్ చేశారు. కొరియా ఓటమి ఖాయమైన తర్వాత 54వ నిమిషంలో ఆ జట్టు ప్లేయర్ లీ మిన్-హ్యోక్ గోల్ చేశాడు. ఈ టోర్నీలో భారత్‌కు ఇది వరుసగా నాలుగో టైటిల్ కావడం విశేషం. గత మూడు ఎడిషన్లలో (2015, 2023, 2024) పాకిస్థాన్ ప్రత్యర్థి కాగా.. మూడుసార్లు చిరకాల ప్రత్యర్థిని భారత్ చిత్తుగా ఓడించి ఛాంపియన్‌గా నిలిచింది. అబ్బాయిల బృందానికి కూడా హాకీ ఇండియా జట్టులోని ప్రతి క్రీడాకారిణికి రూ.3 లక్షలు, సహాయక సిబ్బందిలో ప్రతి ఒక్కరికీ రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

## టీమిండియాలోకి ఎవరూ ఊహించని ప్లేయర్లు?

ఈ నెలఖారులో వెస్టిండీస్‌తో ప్రారంభం కానున్న వన్డే, టీ20 సిరీస్‌కు భారత జట్లను బీసీసీఐ సెలక్షన్ కమిటీ సోమవారం ప్రకటించే అవకాశముంది. అయితే మహారాష్ట్ర బ్యాటర్ రుతురాజ్ గైక్వాడ్ తిరిగి వన్డే జట్టులోకి వచ్చే సూచనలు కనిపిస్తున్నాయి. వైస్ కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ ఆసియా క్రీడల కోసం జపాన్‌కు వెళ్లనుండడంతో అతడి స్థానంలో గైక్వాడ్‌ను ఎంపిక చేయాలని సెలక్టర్లు భావిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్-వెస్టిండీస్ మధ్య వన్డే సిరీస్ సెప్టెంబర్ 27 నుంచి ప్రారంభం కానుండగా.. అదే సమయంలో భారత మరో జట్టు ఆసియా క్రీడల్లో బిజీగా ఉండనుంది. ఒకే సమయంలో రెండు వేర్వేరు టోర్నీలు జరుగుతుండటంతో జట్ల ఎంపిక సెలక్టర్లకు పెద్ద సవాలుగా మారింది. శ్రేయస్ అయ్యర్, ఇషాన్ కిషన్ జస్ప్రీత్ బుమ్రా, అర్ష్‌దీప్ సింగ్ వంటి కీలక ప్లేయర్లు ఏషియన్ గేమ్స్ కారణంగా విండీస్‌తో వన్డేలకు అందుబాటులో ఉండకపోవచ్చు. ఒకవేళ బుమ్రా ఆసియా క్రీడల్లో పాల్గొనకపోతే కచ్చితంగా విండీస్ సిరీస్‌లో ఆడుతాడు. రుతురాజ్ చివరగా డిసెంబర్ 2025లో దక్షిణాఫ్రికాపై భారత తరపున ఆడాడు. ఈ మ్యాచ్‌లో సెంచరీ సాధించినప్పటికి, జట్టులో పోటీ కారణంగా అతడు చోటు కోల్పోయాడు.




సీనియర్ జట్టులో లేకపోయినా భారత 'ఎ' జట్టులో మాత్రం రెగ్యులర్ సభ్యునిగా రుతురాజ్ ఉన్నాడు. ఆస్ట్రేలియా 'ఎ'తో జరగనున్న అనాధికరిక వన్డే సిరీస్‌లో ఇండియా-ఎ కెప్టెన్‌గా గైక్వాడ్ వ్యవహరించనున్నాడు. ఇక గైక్వాడ్‌తో పాటు స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ కూడా తిరిగి వన్డే జట్టులోకి రానున్నట్లు సమాచారం. కేఎల్ రాహుల్‌కు బ్యాకప్‌గా అతడిని తీసుకోవాలని సెలక్టర్లు యోచిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి.

ఆసియాకప్, విండీస్ వన్డే షెడ్యూల్

సెప్టెంబర్ 27: విండీస్‌తో తొలి వన్డే
సెప్టెంబర్ 28: ఆసియా క్రీడల క్వార్టర్ ఫైనల్ మ్యాచ్
సెప్టెంబర్ 30: గౌహతిలో విండీస్‌తో రెండో వన్డే
అక్టోబర్ 1: ఆసియా క్రీడల సెమీ-ఫైనల్
అక్టోబర్ 3: విండీస్‌తో మూడో వన్డే.. అదే రోజు ఆసియా క్రీడల స్వర్ణ, కాంస్య పతకాల మ్యాచ్‌లు

స్పోర్ట్స్

## జూనియర్లు జయహో.. పసిడితో గర్జించిన అబ్బాయిలు, అమ్మాయిలు..!




ఏహెచ్ఎఫ్ జూనియర్ ఆసియా కప్‌లో భారత్ పంజా విసిరింది. టాప్ గేర్‌లో ఆడిన టీమిండియా ఏకంగా రెండు విభాగాల్లోనూ పసిడితో మెరిసింది. ఆదివారం ఏకపక్షంగా జరిగిన ఫైనల్లో దక్షిణ కొరియాపై అబ్బాయిల జట్టు జయభేరి మోగించగా.. ఉత్కంఠ పోరులో చైనాకు చెక్ పెట్టారు అమ్మాయిలు. దాంతో.. స్వల్ప వ్యవధిలోనే పోడియం మీద మువ్వన్నెల జెండా రెండుసార్లు రెపరెపలాడింది. అంతేకాదు ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తును సొంతం చేసుకుంది. హాకీలో సీనియర్ జట్లు విఫలమైనా.. జూనియర్ టీమ్ మాత్రం పసిడి పతకం కొల్లగొట్టింది. ఆసియా కప్‌లో పురుషుల, మహిళల జట్లు అద్భుత విజయంతో స్వర్ణం సాధించాయి. ఆదివారం టైటిల్ పోరులో అబ్బాయిల బృందం చేతిలో దక్షిణ కొరియా కంగుతినగా.. అమ్మాయిల ధాటికి చైనా తోకముడిచింది. కొరియాతో ఫైనల్లో 4-1తో విజయం సాధించింది పురుషుల జట్టు. ఆట మొదలైన 9వ నిమిషంలోనే అజీత్ యాదవ్ గోల్ చేయగా.. అన్మోల్ ఎక్కా 13వ నిమిషంలో, ప్రభ్‌దీప్ సింగ్ గోల్‌తో తొలి అర్థ భాగంలోనే భారత్ పైచేయి సాధించింది. రెండో అర్ధ భాగంలో కొరియా ఖాతా తెరిచినా అశూ మౌర్యలు చెరొక గోల్‌తో టీమిండియా స్పష్టమైన ఆధిక్యంతో గెలుపొందింది. తద్వారా ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ బెర్తు పట్టేసింది.

దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో

టైటిల్ పోరులో అమ్మాయిల జట్టు సైతం గొప్పగా ఆడి చైనాను నిలువరించింది. దుర్భేధ్యమైన డిఫెన్స్‌తో ప్రత్యర్థిని అడ్డుకున్న టీమిండియా 1-0తో గోల్డ్ మెడల్ కొల్లగొట్టింది. ఈ విజయంతో ఐదో ఎఫ్ఐహెచ్ జూనియర్ వరల్డ్‌కప్ పోటీలకు అర్హత సాధించింది టీమిండియా. సంచలన ప్రదర్శనతో ఆసియా కప్ గెలుపొందిన మహిళల జట్టుకు హాకీ ఇండియా రివార్డులు ప్రకటించింది. స్క్వాడ్‌లోని ప్లేయర్లకు రూ.3 లక్షలు, కోచింగ్ సిబ్బందికి తలా రూ.1.5 లక్షల నగదు బహుమతి ప్రకటించింది.

నవగీతం
సోమవారం
14 సెప్టెంబర్ 2026



# యూత్ అండ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ప్రణమ్ దేవరాజ్ 'శ్రీరస్తు'.. పోస్ట్ ప్రొడక్షన్ పనులు షురూ!

నటుడు ప్రణమ్ దేవరాజ్ కథానాయకుడిగా, టాలెంటెడ్ బ్యూటీ సంజనా ఆనంద్ హీరోయిన్‌గా నటిస్తోన్న తాజా చిత్రం 'శ్రీరస్తు'. హరి క్రియేషన్స్ పతాకంపై అత్యంత ప్రతిష్టాత్మకంగా తెరకెక్కుతున్న ఈ సినిమా ద్వారా శంకర్ రెడ్డి దర్శకుడిగా పరిచయమవుతున్నారు. పెండ్లిమడుగు హరి కృష్ణ గౌడ్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ చిత్రం తెలుగు, కన్నడ భాషల్లో ఏకకాలంలో ద్విభాషా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. కుటుంబ విలువలకు పెద్దపీట వేస్తూనే, సరికొత్త యూత్ ఫుల్ కామెడీ ఎంటర్టైనర్‌గా ఈ చిత్రాన్ని మలుస్తున్నారు. ముఖ్యంగా హీరో హీరోయిన్ల మధ్య సాగే క్యూట్ లవ్ స్టోరీ, వారిద్దరి మధ్య వచ్చే సన్నివేశాలు సినిమాకే ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. అన్ని వర్గాల ప్రేక్షకులను, ముఖ్యంగా యువతను ఈ సినిమా కచ్చితంగా ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది. ఈ చిత్రంలో మరో ప్రత్యేక ఆకర్షణగా కన్నడ స్టార్ హీరో ప్రజ్వల్ దేవరాజ్ కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వీరితో పాటు సుమన్, దేవి ప్రసాద్, ఆమని, చైత్ర రాయ్, ప్రసాద్ బెహ్రా, రవి ప్రకాష్, రవి శివ తేజ వంటి అనుభవజ్ఞులైన ప్రముఖ నటీనటులు ముఖ్య పాత్రల్లో కనిపించనున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికి వస్తే, ఈ సినిమాకు టాలెంటెడ్ మ్యూజిక్ డైరెక్టర్ శేఖర్ చంద్ర అద్భుతమైన బాణీలు సమకూరుస్తున్నారు. బాల సరస్వతి సినిమాటోగ్రఫీ, శ్రీ వర్కల ఎడిటింగ్, కృష్ణ మాయ ప్రొడక్షన్ డిజైనింగ్ బాధ్యతలు సినిమా స్థాయిని మరింత పెంచుతున్నాయి. ప్రస్తుతం సినిమాకు సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే టైటిల్ మరియు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడానికి మేకర్స్ సన్నాహాలు చేస్తున్నారు. త్వరలోనే ఈ అల్లరితో కూడిన కుటుంబ కథా చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తున్నారు.

# ధ్రువ్ విక్రమ్ కొత్త సినిమా 'జాకీ'.. అదరగొట్టే ఫస్ట్ లుక్‌తో ఎంట్రీ!

ప్రముఖ నటుడు చియాన్ విక్రమ్ తనయుడు ధ్రువ్ విక్రమ్ కథానాయకుడిగా ఓ భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్ రాబోతోంది. టాలీవుడ్‌లో అగ్ర నిర్మాణ సంస్థగా కొనసాగుతున్న మైత్రీ మూవీ మేకర్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. 'జాకీ' అనే టైటిల్‌ను ఖరారు చేస్తూ, చిత్ర బృందం అధికారికంగా ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై అంచనాలను పెంచుతోంది. ఫస్ట్ లుక్ పోస్టర్‌లో ధ్రువ్ విక్రమ్ సరికొత్త హెయిర్‌స్టైల్‌తో, స్టైలిష్ బ్రౌన్ దుస్తుల్లో ఎంతో పవర్‌ఫుల్‌గా కనిపిస్తున్నాడు. దూకుడైన హావభావాలతో, ముందుకు చాచిన పిడికిలితో ఉన్న అతని లుక్ ఆకట్టుకుంటోంది. ఈ పోస్టర్‌ను గమనిస్తే, వాస్తవికతకు దగ్గరగా ఉండే గ్రిట్టీ యాక్షన్‌కు కామిక్ బుక్ తరహా స్టైల్‌ను జోడించినట్టు తెలుస్తోంది. పోస్టర్‌పై "నో రీటేక్స్ అలౌడ్" అనే ట్యాగ్‌లైన్ ఇవ్వడం సినిమా కాన్సెప్ట్‌పై మరింత ఆసక్తిని రేకెత్తిస్తోంది. టాలీవుడ్‌లో ఎన్నో విజయవంతమైన చిత్రాలు నిర్మించిన మైత్రీ మూవీ మేకర్స్, తమిళ చిత్ర పరిశ్రమలో నిర్మిస్తున్న నాలుగో ప్రాజెక్ట్ ఇది. ఈ చిత్రానికి కరణ్ అరవింద్ కుమార్ దర్శకత్వం వహిస్తుండగా, విలక్షణ సంగీత దర్శకుడు సంతోష్ నారాయణన్ సంగీతాన్ని అందిస్తున్నారు. ఫస్ట్ లుక్‌ను బట్టి చూస్తే, 'జాకీ' ఒక స్టైలిష్, మాస్ యాక్షన్ థ్రిల్లర్‌గా ప్రేక్షకులను అలరించనుందని స్పష్టమవుతోంది. ఈ ప్రకటనతో ధ్రువ్ విక్రమ్ అభిమానులు, సినీ ప్రియులలో ఉత్సాహం నెలకొంది.







# ఏడుగురు మహిళల విభిన్న ప్రయాణం.. ఆకట్టుకుంటున్న 'హ్యాపీ జర్నీ' ట్రైలర్!

భిన్నమైన మనస్తత్వాలు కలిగిన కొంతమంది మహిళలు ఒకే ట్రిప్‌కు వెళ్తే ఎలాంటి సరదా సంఘటనలు, ఊహించని పరిణామాలు చోటుచేసుకుంటాయనే విభిన్న కథాంశంతో వస్తున్న తాజా చిత్రం 'హ్యాపీ జర్నీ'. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ట్రైలర్ తాజాగా విడుదలయ్యి ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంటోంది. టాలీవుడ్ సీనియర్ నటి అన్నపూర్ణ, ఆమని, ప్రముఖ యాంకర్ ఝాన్సీలతో పాటు వంశీ, పాయల్ రాధాకృష్ణ, సునయన, రవి శివతేజ, జినీష అలిశెట్టి, రూప శ్రీనివాస్ తదితరులు ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. వివిధ తరాలకు చెందిన ఏడుగురు మహిళలు యూరప్ ట్రిప్ నేపథ్యంలో సాగే ప్రయాణమే ఈ సినిమా ప్రధాన కథాంశం. మొదట్లో భిన్నమైన అభిప్రాయాల కారణంగా వారి మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు, సరదా సంభాషణలు, ఆ తర్వాత ఒకరినొకరు అర్థం చేసుకుంటూ ప్రయాణాన్ని ఎలా సాగించారనే భావోద్వేగపూరిత అంశాలతో ట్రైలర్‌ను చాలా ఆసక్తికరంగా కట్ చేశారు. అభిరామ్ నాయుడు దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని గుట్ట ప్రొడక్షన్స్, కమలాకర్ ఫిలిం కార్పొరేషన్ పతాకాలపై గుట్ట బాలాజీ, గుండాల కౌశిక్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి యువ సంగీత దర్శకుడు శేఖర్ చంద్ర బాణీలు అందిస్తుండగా, మణికంఠ సుబ్రమణియన్ సినిమాటోగ్రఫీ బాధ్యతలు నిర్వర్తించారు. మంచి వినోదం, సెంటిమెంట్ మరియు ఫ్యామిలీ ఎమోషన్స్‌తో కూడిన ఈ 'హ్యాపీ జర్నీ' చిత్రం సెప్టెంబర్ 18న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# 'ఇరుముడి' సక్సెస్: రవితేజను స్వయంగా అభినందించిన చిరంజీవి, రామ్ చరణ్



మాస్ మహారాజా రవితేజ నటించిన 'ఇరుముడి' చిత్రం ఘన విజయం సాధించిన సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ చిత్ర బృందాన్ని ప్రత్యేకంగా కలిసి అభినందించారు. రవితేజ, దర్శకుడు శివ నిర్వాణతో పాటు ఇతర యూనిట్ సభ్యులతో వారు సమావేశమై సినిమా విజయం పట్ల తమ సంతోషాన్ని పంచుకున్నారు. శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఇటీవల విడుదలై బాక్సాఫీస్ వద్ద మంచి విజయాన్ని అందుకుంది. ఈ నేపథ్యంలో చిరంజీవి, రామ్ చరణ్ స్వయంగా చిత్ర యూనిట్‌ను కలిసి శు భాకాంక్షలు తెలిపారు. వాస్తవానికి, సినిమా విడుదలైనప్పుడే చిరంజీవి సోషల్ మీడియా వేదికగా 'ఇరుముడి' బృందాన్ని ప్రశంసించిన విషయం తెలిసిందే. ఇప్పుడు నేరుగా కలవడం ఇండస్ట్రీలో సానుకూల వాతావరణాన్ని ప్రతిబింబిస్తోంది. ఇటీవల చిరంజీవి సోషల్ మీడియాలో స్పందిస్తూ, "ప్రియమైన తమ్ముడు రవితేజ 'త్రినాథ్' పాత్రలో అద్భుతంగా ఒదిగిపోయి సినిమాను తన భుజాలపై మోశాడు" అని కొనియాడారు. దర్శకుడు శివ నిర్వాణ కథను ఎంతో భావోద్వేగభరితంగా, లోతుగా తెరకెక్కించారని ప్రశంసించారు. చిత్రంలో ముఖ్య పాత్ర పోషించిన చిన్నారి నక్షత్రకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆశీర్వదించారు.

# తెలుగువారిని కట్టిపడేసేలా 'పితాపురంలో.. అలా మొదలైంది'.. సెప్టెంబర్ 18న గ్రాండ్ రిలీజ్!

కుటుంబ బంధాలు, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే అనురాగం, నేటి తరానికి సరిపోయే సరికొత్త కథాంశంతో తెరకెక్కిన చిత్రం 'పితాపురంలో... అలా మొదలైంది'. ప్రముఖ దర్శకుడు మహేష్ చంద్ర దర్శకత్వం వహించిన ఈ సినిమా సెప్టెంబర్ 18న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో శనివారం రాత్రి హైదరాబాద్‌లో చిత్ర యూనిట్ అత్యంత వైభవంగా ప్రీ రిలీజ్ వేడుకను నిర్వహించింది. ప్రముఖ నటుడు సుమన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ఈ చిత్ర టీజర్‌ను ఆవిష్కరించారు.కొత్త సినిమాలు చూడండి ఈ వేడుకలో టాలీవుడ్ ప్రముఖులు మాట్లాడుతూ సినిమా విజయంపై తమ నమ్మకాన్ని వ్యక్తం చేశారు. నటకిరీటి డా. రాజేంద్రప్రసాద్ తన సుదీర్ఘ సినీ ప్రయాణాన్ని గుర్తుచేసుకుంటూ ఈ సినిమాపై ప్రశంసల జల్లు కురిపించారు. ప్రపంచంలోని తెలుగువారందరూ కనెక్ట్ అయ్యే అద్భుతమైన కంటెంట్ ఈ చిత్రంలో ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి ఇంట్లో జరిగే కథే ఇదని, క్లైమాక్స్ సన్నివేశాలు చూసి ఆర్టిస్టులు కూడా కన్నీళ్లు పెట్టుకున్నారంటే ఇందులో ఎంతటి బలమైన ఎమోషన్ ఉందో అర్థం చేసుకోవచ్చని తెలిపారు. కుటుంబ సమేతంగా థియేటర్లకు వెళ్లి ఈ చిత్రాన్ని ఆదరించాలని ఆయన ప్రేక్షకులను కోరారు. దర్శకుడు చంద్ర మహేష్ మాట్లాడుతూ, తాను ఈ సినిమాకు మనసుతో పాటు ప్రాణం పెట్టి పని చేశానని, ఇప్పటివరకు తాను చేసిన చిత్రాలన్నింటికంటే ఇది ఒక భిన్నమైన స్థాయిలో ఉంటుందని చెప్పారు. నిర్మాతలలో ఒకరైన ఆకుల సురేష్ మాట్లాడుతూ, తన ఊరిలో చూసిన యథార్థ సంఘటనల ఆధారంగా ఈ కథను రాసుకున్నానని, అన్ని వర్గాల ప్రేక్షకులను ఈ చిత్రం కచ్చితంగా అలరిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుమన్, చదలవాడ శ్రీనివాసరావు, ప్రసన్న కుమార్, బివిఎస్ రవి, వీర శంకర్, సముద్ర, రాం ప్రసాద్, పృథ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన తదితరులు పాల్గొని చిత్ర యూనిట్‌కు శు భాకాంక్షలు తెలిపారు. ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్ ద్వారా ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు వస్తుండగా, చిన్న సినిమాలను ఆదరించే ప్రేక్షకులకు ఇది చక్కటి అనుభూతిని పంచుతుందని సినీ వర్గాలు భావిస్తున్నాయి.




Printed Published, Owned by PEMBI MAHENDHAR Printed at Saketh Publications, 312. Trinetra Complex, Sangareddy, Telangana 502001. Published from 11-65/49, PEDDAMMAWADA, MALLAPUR, JAGITIAL, TELANGANA - 505331. PH: 9912484184. Email : navageetamnews@gmail.com PRGI.NO:TGTEL/26/A2002. EDITOR: PEMBI MAHENDHAR.